quicktodaynews.com

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 205 | గురువారం, ఏప్రిల్ 18 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

క్విక్ టుడే తెలుగు దినపత్రిక www.quicktodaynews.com

## బాలరాముడి నుదిటిపై

# సూర్య తిలకం

- అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కరణ
- బాల రాముడికి దివ్య అభిషేకం నిర్వహణ
- దేశవిదేశాల నుంచి పోటెత్తిన భక్తులు





**అయోధ్య,ఏప్రిల్17(క్విక్ టుడే) :** ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య ఆలయంలో ఈసారి శ్రీరామనవమి వేడుకలు అంబరాన్నంటాయి. శ్రీరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత తొలి నవమి ఇదే కావడంతో అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించారు. స్వామి దర్శనం కోసం దేశవిదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. ఈ సందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృతమైంది. బాలరాముడి నుదిటిపై కన్పించిన 'సూర్య తిలకం తో భక్తజనం పరవశించిపోయింది. అధునాతన సాంకేతికత సాయంతో సూర్యకిరణాలు గర్భగుడి లోని రాముడి

మిగతా 4లో...

## అంగరంగ వైభవంగా సీతారాముల

# కళ్యాణోత్సవం

- ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు సమర్పించిన సిఎస్
- హాజరైన మంత్రులు భట్టి, పొంగులేటి, పలువురు వివిపిలు
- కళ్యాణోత్సవానికి భారీగా తరలివచ్చిన భక్తులు
- నేడు స్వామివారి పట్టాభిషేక మహోత్సవం



**భద్రాచలం,ఏప్రిల్17(క్విక్ టుడే) :** భద్రాద్రిలో శ్రీరామనవమి శోభ సంతరించుకుంది. శ్రీరామ నవమి భద్రాచల క్షేత్రంలో బుధవారం సీతారాముల కల్యాణం నేత్రపర్వంగా సాగింది. కళ్యాణోత్సవానికి భక్తుల బారీగా హాజరయ్యారు. భద్రాచల పుణ్యక్షేత్రంలో శ్రీసీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. శుభ మూహూర్త సమయాన సీతమ్మ మెడలో రామయ్య పుస్తె కట్టడంతో కళ్యాణ క్రతువు పూర్తయ్యింది. మిథులా స్టేడియంలోని మండపంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఎంతో వైభవంగా జరిగింది. ఉదయం రామాలయంలో మూలవరులకు మొదట కళ్యాణం జరిగింది. ఆపై ఉత్సవమూర్తులను ఆలయం నుంచి మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా మిథులా కళ్యాణ మండపానికి తీసుకొచ్చారు.

మిగతా 4లో...



కాంగ్రెస్ స్టార్ కాంపెయినర్గా

# రేవంత్

- కేరళలో రెండ్రోజుల పాటు ప్రచారం

**హైదరాబాద్,ఏప్రిల్17(క్విక్ టుడే) :** కాంగ్రెస్ పార్టీ నేషనల్ స్టార్ క్యాంపెయినర్ గా తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యవహరించనున్నారు. ఎన్నికల ప్రచారానికి రావాలని 7 రాష్ట్రాల పీసీసీల నుంచి రేవంత్ కు ఆహ్వానం వచ్చింది. ఇందులో ఏపీ, కర్ణాటక,మహారాష్ట్ర, కేరళతో పాటు తమిళనాడు,బీహార్ ,గుజరాత్ రాష్ట్రాలు ఉన్నాయి. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రచార షెడ్యూల్ ఖరారైంది. కేరళలో రెండు రోజులు రేవంత్ ప్రచారం చేయనున్నారు. రాహుల్ గాంధీ పోటీ చేస్తున్న వయనాడ్ తో పాటు కేసీ వేణుగోపాల్ పోటీ చేస్తున్న అలప్పుజ సెగ్మెంట్లలో క్యాంపెయిన్ చేయనున్నారు. మరో వైపు ఏప్రిల్ 19 నుంచి వచ్చేనెల 11 వరకు రాష్ట్రంలో సీఎం రేవంత్ సుడిగాలి పర్యటన చేయనున్నారు రేవంత్.

## రాష్ట్రం గొంతెండుతోంది : హరీష్ రావు

**హైదరాబాద్,ఏప్రిల్17(క్విక్ టుడే) :** రాష్ట్రం గొంతెండిపోతోందని, నీళ్ల కోసం ప్రజలు రోడ్లెక్కుతున్నారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు విమర్శించారు. ఖాళీ బిందెలతో ధర్నాలు, ట్యాంకర్ల కోసం ఎదురు చూపులు ఉన్నాయని, పదేళ్ల కెసిఆర్ ప్రభుత్వంలో ఇలాంటి దృశ్యాలు ఎప్పుడు కనిపించలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో నీటి కష్టాలు మళ్లీ మొదలయ్యాయని, బిఆర్ఎస్ హయాంలో తండాల్లోనూ మిషన్ భగీరథ జలధార వచ్చేదని, కాంగ్రెస్ ప్రభుత్వం పంటకు సాగు నీళ్లు ఎలాగూ ఇవ్వలేదని, కనీసం ప్రజలకు మంచినీలళ్లైనా ఇవ్వాలని కోరుతున్నామని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.

## సిఎం రేవంత్‌పై

# అనుచిత వ్యాఖ్యలు

- కెసిఆర్‌కు ఇసి నోటీసులు జారీ

**హైదరాబాద్,ఏప్రిల్17(క్విక్ టుడే) :** సిఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కారణంగా బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎన్నికల కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని ఈ మేరకు నోటీసులు ఇచ్చింది. సిరిసిల్లలో సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలలపై నోటిసులు జారీ చేసింది. కాంగ్రెస్ నేతలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నోటీసులు ఇచ్చింది. గురువారం 18వ తేదీ లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది.



గురువారం ఉదయం 11 గంటలలోగా కేసీఆర్ వివరణ ఇవ్వాల్సి ఉంది. ఈ మేరకు బుధవారం ఈసీ నోటీసులు ఇచ్చింది. సిరిసిల్ల సభలో సీఎం రేవంత్ రెడ్డిని

మిగతా 4లో...

## నేడు నాలుగోదశ ఎన్నికలకు

# నోటిఫికేషన్

- నేటి నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం
- ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ నోటిఫికేషన్
- 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ
- 26న నామినేషన్ల పరిశీలన..29న ఉపసంహరణ
- మే 13న నాలుగోదశలో పోలింగ్ నిర్వహణ



**న్యూఢిల్లీ/ హైదరాబాద్,ఏప్రిల్17(క్విక్ టుడే) :** దేశ వ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలకు సమయం ఆసన్నమైంది. మొత్తం 7 దశలలో దేశంలోని అన్ని లోక్‌సభ స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం పోలింగ్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తోంది. మార్చి 16న సీఈసీ రాజీవ్ కుమార్ సార్వత్రిక ఎన్నికలు 2024 షెడ్యూల్ విడుదల చేయగా.. దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ప్రజాస్వామ్యబద్ధంగా, శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని విధాలుగా ఈసీ ఏర్పాట్లు చేస్తోంది. ఏప్రిల్ 19న తొలి దశ పోలింగ్ జరగనుంది. లోక్‌సభ ఎన్నికలకుగానూ ఇదివరకే మూడు దశల ఎన్నికల నోటిఫికేషన్లు ఇసి విడుదల చేసింది. 18న నాలుగో దశ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ఇసి ఏర్పాట్లు చేస్తోంది. నాల్గవ దశలో 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత

మిగతా 4లో...

## కాంగ్రెస్‌ను టచ్ చేస్తే కేసీఆర్‌కు

# పునాదులు లేకుండా చేస్తాం

- రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



వివరాలు 2లో



అవినీతికి ఛాంపియన్

# ప్రధాని మోడీ

రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్17(క్విక్ టుడే) :** ప్రధాని నరేంద్ర మోదీ అవినీతికి ఛాంపియన్ అని కాంగ్రెస్ ముఖ్య నేత రాహుల్ గాంధీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. రద్దు చేసిన ఎలక్టోరల్ బాండ్ల పథకంపై ప్రధాని మోదీ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందించిన రాహుల్ గాంధీ,ఇది ప్రపంచంలోనే అతిపెద్ద దోపిడీ పథకం అని ఆరోపించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్‌తో కలిసి రాహుల్ విలేకరుల

మిగతా 4లో...

## ఈశాన్య రాష్ట్రాలను

# నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్

- అగర్తల ప్రచారంలో ప్రధాని మోడీ



**అగర్తల,ఏప్రిల్17(క్విక్ టుడే) :** లోక్‌సభ తొలి దశ ఎన్నికల ప్రచార గడువు ముగుస్తున్న వేళ కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ ఫైర్ అయ్యారు. త్రిపురలో బుధవారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మాట్లాడారు' ఈశాన్య రాష్ట్రాల్లో కాంగ్రెస్ లూట్ ఈస్ట్ పాలసీ అమలు చేసింది. మేం వచ్చి దానిని యాక్ట్ ఈస్ట్ పాలసీగా మార్చాం. కాంగ్రెస్ అధికారంలో ఉంటే త్రిపురలో సెల్‌ఫోన్ బిల్లు నెలకు ఒక్కొక్కరికి రూ.5వేల దాకా వచ్చేది. గతంలో ఇక్కడ మొబైల్ టవర్లు పనిచేసేవి కావు. ప్రస్తుతం మేమిక్కడ 5జీ కనెక్టివిటీ కోసం పనులు చేపట్టాం అని వివరించారు. మా ప్రభుత్వ చర్యల వల్ల ఇక్కడ మొబైల్ బిల్లు నెలకు రూ.500కు తగ్గింది.

మిగతా 4లో...



రాష్ట్రమంతటా సాధారణ

# వర్షపాతం

మంచి వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ

**హైదరాబాద్,ఏప్రిల్17(క్విక్ టుడే) :** రానున్న వానాకాలంలో రాష్ట్రమంతటా సాధారణ వర్షపాతం మించి అధిక వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. ముఖ్యంగా తూర్పు తెలంగాణ జిల్లాలైన ఉమ్మడి ఖమ్మం,

మిగతా 4లో...

## కాంగ్రెస్‌ను టచ్ చేస్తే కేసీఆర్‌కు

# పునాదులు లేకుండా చేస్తాం

### - రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




**నల్లగొండ జిల్లా ప్రతినిధి.ఏప్రిల్ 17. (క్విక్ టుడే ) :** కెసిఆర్ నిన్ను నీ పార్టీని మూడు నెలల్లో రాజకీయంగా బొంద పెడతామని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి వెల్లడించారు. బుధవారం నల్గొండ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కెసిఆర్ మా పార్టీని టచ్ చేసి చూడు మా పార్టీ కార్యకర్తలే నీ పార్టీ పునాదులు లేకుండా చేస్తారని హెచ్చరించారు. నీ కొడుకు గత కొద్ది రోజులుగా ఇలాంటి ప్రగల్బాలు పలుకుతుంటే, రాజకీయాల్లో బచ్చగాడు ఏమి తెలియని వదిలేసాను అన్నారు. ముఖ్యమంత్రిగా 10 సంవత్సరాలు ఉన్న వ్యక్తి నువ్వు కూడా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేస్తాన్ని మాట్లాడడం పిచ్చితనానికి, మూర?త్వానికి నిదర్శనం అన్నారు. పాస్పోర్ట్ దొంగవు నీవు అని హేళన చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెడ్పిటిసి గా, ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా ముఖ్యమంత్రిగా బత్తాయితంగా పదవిలో కొనసాగుతున్నారు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నీ ముఖము చూపించలేక రెండుసార్లు అసెంబ్లీ సమావేశాలకు రాలేకపోయావా నీ ఎదురుగా చేశారు. నీవు నీ కొడుకు నీ అల్లుడుజైల్లో కు వెళ్లడం ఖాయమన్నారు.బిడ్డ జైల్లో ఉంటే కనీసం బెయిల్ తెచ్చుకునే ప్రయత్నం చేయలేని కేసీఆర్ను చూస్తే జాలేస్తుంది అన్నారు. కాంగ్రెస్ పార్టీ తలుచుకుంటే 30 మంది ఎమ్మెల్యేలను ఏనాడో చేర్చుకునే వాళ్ళం అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా రాదని మెదక్ సీటు వస్తుందని, ఆశపడుతున్నారని, ఆశాభంగం ఎదురుగాక తప్పదన్నారు.తెలంగాణలో 13 ఎంపీ సీట్లు గెలుస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు భూముల మోహన్ రెడ్డి. నల్లగొండ జడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య.నల్లగొండ మార్కెట్ చైర్మన్ జుకూరి రమేష్. తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య నుంచి

# పట్టు వస్త్రాలు రావడం చాలా సంతోషం

**- అయోధ్య రామ జన్మభూమి ట్రస్ట్ తరపున పట్టు వస్త్రాలు సమర్పణ**
**- నల్లగొండ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి పెరిక ముని కుమార్**



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 17. (క్విక్ టుడే) :**

శ్రీరామనవమి పురస్కరించుకొని నల్లగొండ పట్టణం పాతబస్తీ 12వ వార్డు హిందూపూర్ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానం నందు బుధవారం శ్రీరామనవమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగ నిర్వహించడం జరిగింది. ఈ శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి అయోధ్య శ్రీ రామ జన్మభూమి ట్రస్ట్ నుండి పట్టు వస్త్రాలను పంపించడం జరిగింది. అయోధ్య రామ జన్మభూమి ట్రస్ట్ హిందూపూర్ దేవాలయంలో జరిగే కళ్యాణ మహోత్సవానికి బిజెపి జిల్లా ముఖ్య అధికార ప్రతినిధి పెరిక ముని కుమార్ ద్వారా పట్టు వస్త్రాలను స్వామివారికి ఆలయ అర్చకులకు అందించారు. ఈ సందర్భంగా పెరిక ముని కుమార్ మాట్లాడుతూ500 సంవత్సరాల హిందువుల కల ఈ సంవత్సరం అయోధ్య రామ జన్మభూమిలో దేవాలయాన్ని నిర్మించుకోవడం ప్రారంభించి పూజా కార్యక్రమాలు జరపడం శ్రీరాముడి భక్తులందరికీ ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు. శ్రీ రామ జన్మభూమి ట్రస్ట్ అయోధ్య నుండి దేశవ్యాప్తంగా కళ్యాణ మహోత్సవాలు జరుగుతున్న దేవాలయాలకు స్వామివారికీ అమ్మవారికీ మరియు ఆలయ అర్చకులకు అయోధ్య నుండి పట్టు వస్త్రాలను పంపించడం జరిగింది అని బుధవారం ఆ పట్టు వస్త్రాలను భక్తుల సమక్షంలో స్వామివారి సన్నిధికి చేర్చడం జరిగిందని అన్నారు అయోధ్య నుండి నల్లగొండ పట్టణానికి స్వామి వారి పట్టు వస్త్రాలు రావడం మా అందరికీ చాలా సంతోషాన్ని కలిగించిందని గతంలో కూడా అయోధ్య ఆలయ ప్రారంభోత్సవ సందర్భంగా ప్రతి భక్తుడు ఇంటికి అక్షింతలు స్వామివారి శ్రీ రామ జన్మభూమి ట్రస్ట్ తరఫున ఇంటింటికి పంపించడం జరిగిందని అన్నారు.

ఈసారి కళ్యాణ మహోత్సవాలకు దేశంలో ఉన్న ప్రముఖ దేవాలయాలకు కళ్యాణ మహోత్సవం జరుపుతున్న దేవాలయాలకు.. పట్టు వస్త్రాలను పంపించడం జరిగిందని తెలుపుతూ అయోధ్య రామ జన్మభూమి ట్రస్ట్ వారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో. 12వ వార్డు కౌన్సిలర్ అభిమన్యు శ్రీనివాస్.. మాజీ కౌన్సిలర్ సట్టు శంకర్, నరేందర్, చిత్రం వెంకటేశ్వర్లు, పెరిక వెంకన్న, హరినాథ్, హరి ప్రసాద్, పెరిక శ్రీనివాసులు, హనుమాన్ ప్రసాద్, దేవేందర్, జనార్ధన్, ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భజన మండలి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి





**- వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులంతా పాడిపంటలతో సంతోషంగా ఉండాలి**
**- సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి**

**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 17.(క్విక్ టుడే) :** నల్లగొండ పట్టణం లోని రామగిరి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో బుధవారం శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరిగాయి. వేద మంత్రోచ్ఛాల మధ్య సీతారాముల కల్యాణో త్సవం కన్నుల పండుగగా జరిగింది. ఈ కల్యాణోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రాఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తో పాటు మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులంతా పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య , మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్ , పలువురు కౌన్సిలర్లు, దంపతులు పాల్గొన్నారు.

PLOTS FOR SALE

JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE

INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD, WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ పదవీ విరమణ శుభాకాంక్షలు
ఉద్యోగం, వ్యాపారం రియల్ ఎస్టేట్ బహిరంగ ప్రకటనలు
జయంతి, వర్ధంతి శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

# మేడిపల్లిలో వైభవోపేతంగా శ్రీసీతారాముల కల్యాణోత్సవం





**పీర్జాదిగూడ :** శ్రీరామ నవమి సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలిని శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం లో మాజీ మంత్రి, మేడ్చల్ శాసన సభ్యులు చామకూర మల్లారెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని స్వాముల వారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించి స్వామివారి ఆశీర్వాదాలు స్వీకరించారు. అనంతరం భారతీ సీమెంట్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదానం వితరణ కార్యక్రమం పాల్గొన్నారు.

# గోల్కొండ కోటలోని భక్తరాందాస్ చెరసాలలో సీతారాముల కళ్యాణం



**హైదరాబాద్, క్విక్ టుడే న్యూస్ :**

శ్రీ రామ నవమి సందర్భంగా గోల్కొండ కోటలో భక్తరాందాస్ చెరసాలలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శ్రీరామనవమి హిందూ బంధువులు అందరూ బ్రహ్మాండంగా జరుపుకున్నారు గోల్కొండ కోటలో సాక్షాత్తు శ్రీ రామలక్ష్మణులు అడుగుపెట్టిన పుణ్యక్షేత్రం రామభక్తుడు అయినటువంటి భక్త రామదాసు బందిఖానాలో ఈరోజు శ్రీరామనవమి కళ్యాణం అందరూ బ్రహ్మాండంగా జరుపుకున్నారు. వచ్చే సంవత్సరం నుంచి తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా గోల్కొండ కోటలో భక్త రామదాసు శిరసాలలో శ్రీరామనవమి నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరడం అయింది. ఏ సుదర్శన్ శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధనా కార్యదర్శి, గౌట్ గణేష్ శివసేన తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు మహేష్ యాదవ్ లక్ష్మణ్ గోపాల్ భరత్ కుమార్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ నేత మృతి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 17. (క్విక్ టుడే ) :** కారు ఢీకొని బీఆర్ఎస్ నేత మృతి చెందిన సంఘటన నల్గొండలో చోటుచేసుకుంది. నల్గొండ టూ టౌన్ సీఐ డానియల్ కుమార్, ఎస్ఐ రావుల నాగరాజు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన సందినేని జనార్ధన్ రావు (51) బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నాడు. ఆయన కొంతమందితో కలిసి పట్టణ పరిధిలోని రిక్షా పుల్లర్స్ కాలనీ వద్ద దత్త సాయి వెంచర్ చేసి ప్రతిరోజు మధ్యాహ్నం సమయంలో వెంచర్ వద్దకు వెళ్లి వస్తుండేవాడు. అందులో భాగంగా బుధవారం మధ్యాహ్నం సమయంలో రిక్షా పుల్లర్స్ కాలనీ వద్ద ఉన్న వెంచర్ వద్దకు వెళ్లి సాయంత్రం తిరిగి వస్తుండగా హైదరాబాదు నుండి మిర్యాలగూడ వైపు వెళ్తున్న కేఏ 03 ఎంపీ 69 14 నెంబర్ గల బీఎండబ్ల్యూ వాహనం జనార్ధన్ రావు వెళుతున్న బైక్ను బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో జనార్ధన్ రావుకు తీవ్ర గాయాలు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని భార్య నాగమణి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

**మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి సంతాపం..**

టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి సంధినేని జనార్ధన్ రావు మృతి పట్ల మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఆత్మీయతకు, నమ్మకానికి, నిజాయితీకి, నిరాడంబరానికి, విశ్వాసానికి మారుపేరు జనార్ధన్‌రావు అని గుర్తుచేశారు. తను నమ్ముకున్న పార్టీకి, నాయకునికి వెన్నంటి ఉండి నిస్వార్థం గా చివరివరకు పనిచేసిన నాయకుడు అని ఆయన సేవలను కొనియాడారు.

# కుటుంబానికి అండగా ఉంటా సుమలతకు భరోసా ఇచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 17. (క్విక్ టుడే ) :** తిప్పర్తి మండలం దుప్పలపల్లి వద్ద 20 రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తిప్పర్తికు చెందిన శ్రీకాంత్ మృతి చెందాడు. గర్భవతి అయినా అతని భార్య సుమలత ఇటీవల జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చేరి కవల పిల్లలకు జన్మనిచ్చింది. బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా కేంద్ర ఆస్పత్రికి చేరుకొని సుమలతను పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చి ధైర్యం చెప్పారు. పిల్లల ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, తిప్పర్తి జడ్పిటిసి పాశం రామ్ రెడ్డి,జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పలువురు కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



**జాన్ రెడ్డి ని పరామర్శించిన మంత్రి కోమటిరెడ్డి...**

ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి నల్గొండ పట్టణంలోని నిమ్స్ రివర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తిప్పర్తి మండలం కొరవినేని గూడానికి చెందిన తాటికొండ జాన్ రెడ్డిని బుధవారం రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రాఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరమర్శించారు. డాక్టర్లను అడిగి అతని ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.

# నామినేషన్ల ప్రక్రియకు పటిష్ట బందోబస్తు

## నల్లగొండ జిల్లా ఎస్పి చందనా దీప్తి



**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17. (క్విక్ టుడే) :**

పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేపట్టామని జిల్లా ఎస్పి చందన దీప్తి తెలిపారు. లోక్ సభ ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు జరుగుతుందని, ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని దానికోసం సెంట్రల్ ఫోర్స్, అర్మ్‌డ్, సివిల్ ఫోర్స్ తో మూడు అంచెల భద్రత ఏర్పాటు చేసమన్నారు. జిల్లా వ్యాప్తంగా ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు, అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పోలీస్ పరంగా అవసరమైన అన్ని భద్రతా చర్యలు, పటిష్ట బందోబస్త్ ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల కమీషన్ మార్గదర్శకాల ప్రకారం రిటర్నింగ్ కార్యాలయానికి 100 మీటర్ల లోపలకి అభ్యర్థి తో పాటు నలుగురు వ్యక్తులు, మూడు వాహనాలకు మాత్రమే పర్మిషన్ ఉంటుందని ఈ సందర్భంగా అన్నారు.

# సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న నల్లగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి దంపతులు





**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్ 17.( క్విక్ టుడే ) :** శ్రీ రామనవమి పర్వదినం సందర్భంగా నల్లగొండ పట్టణంలో వీటి కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి, రామగిరి రామాలయం, రైల్వే హెడ్ కోటర్స్ హనుమాన్ దేవాలయం, క్రాంతి నగర్ హనుమాన్ దేవాలయం, గొల్లగూడ రాములవారి దేవస్థానం, గందవారి గూడెం హనుమాన్ దేవాలయం, డీవీకే రోడ్ కనకదుర్గ కాలనీ హనుమాన్ దేవాలయం శ్రీ రాములవారి కళ్యాణంలో పాల్గొన్న నల్లగొండ భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి దంపతులు పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ కన్వీనర్ బండారు ప్రసాద్, పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్, వార్డు కౌన్సిలర్లు జిల్లా నాయకులు పట్టణ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యధిక ఓట్లు సాధించిన బూత్ అధ్యక్షుడికి 50 వేలు ఇస్తా

## నల్లగొండ బిజెపి పట్టణ అధ్యక్షులు కంకణాల నాగిరెడ్డి ప్రకటన



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. ఏప్రిల్17.(క్విక్ టుడే) :** భారతీయ జనతా పార్టీ నల్లగొండ పట్టణ శాఖ అధ్యక్షులు కంకణాల నాగిరెడ్డి ఆధ్వర్యంలో శక్తి కేంద్ర, పట్టణ కమిటీ సభ్యులు, వివిధ మోర్చాల అధ్యక్షులతో సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు కంకణాల నాగిరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల్లో, నల్లగొండ పట్టణంలో ఉన్న 144 బూతులలో ఏ బూతులో అయితే భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకు అత్యధిక ఓట్లు పోలైతాయో ఆ బూత అధ్యక్షుడికి సొంతంగా 50వేల రూపాయలను ఇస్తానని ప్రకటించారు. నల్లగొండ పార్లమెంట్ బిజేపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని నాయకులు కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.

# భక్తులకు ఉచితంగా మజ్జిగ, నీరు పులిహోర ప్రసాదం పంపిణీ



**పినపాక, ఏప్రిల్ 17, క్విక్ టుడే న్యూస్ :** దక్షిణ అయోధ్య భద్రాచలంలో శ్రీరామనవమి పండుగ సందర్భంగా దూర తీరాల నుంచి సీతారాముల కళ్యాణం ఉత్సవానికి విచ్చేస్తున్న భక్తుల కోసం స్థానిక జే ఎస్ ఆర్ ఫౌండేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో బుధవారం మజ్జిగ, చల్లని నీరు, పులిహోర ప్రసాదం అందించి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు. భగభగ మండే ఎండల్లో గొంతు తడి ఆరుతూ రామ భజన చేసుకుంటూ శ్రీరామ భక్తుల సౌకర్యం మజ్జిగ చల్లని నీరు పులిహోర ప్రసాదం అందించిన జెఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులను భక్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జెఎస్ఆర్ ఫౌండేషన్ సభ్యులు జమ్మి సాయిరాం మాట్లాడుతూ ఎండ తీవ్రత ఉన్న దృష్ట్యా సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం పానకం, మజ్జిగ, మంచినీరు, పులిహోర ప్రసాదం అందించాలని ఉద్దేశంతో భద్రాచలం ముఖద్వారం సారపాక ఆర్చి దగ్గర ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమికి భక్తుల కోసం చేస్తున్న మా ఈ ప్రయత్నం ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. ముందు ముందు మరి ఇంకెన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు జమ్మి సాయిరాం, గామలపాటి గోపి, బండారి జస్వంత్, వల్లెపు రోహిత్, గవ్వల విశాల్ ,పీట్ల సతీష్, జక్కుల సందీప్, మామిడాల సాయి వెంకటరామ్, తేజ వత్ ప్రేమ్ కుమార్, ముత్యాల జై చరణ్, అక్షిత్, విధాత,పూర్ణ, మహంకాళి రామారావు, గోవిందు వెంకటేశ్వర్లు , నితిన్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగిందని అన్నారు.

# 19న భువనగిరిలో జహంగీర్ నామినేషన్ కు వేలాదిగా తరలిరండి

## సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు. పాలడుగు నాగార్జున

**నల్లగొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17 (క్విక్ టుడే ) :** భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్ కార్యక్రమానికి ఈ నెల 19న భువనగిరికి గ్రామ గ్రామాను వేలాదిమందిగా తరాలి రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున పిలుపునిచ్చారు. బుధవారం మర్రిగూడ మండలం శివన్న గూడెం గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ పేద ప్రజల పక్షాన నికరంగా పోరాడి ప్రజా సమస్యల పరిష్కారం కై ఉద్యమాలు చేసే నాయకుడు ఎండి జహంగీర్ అని అన్నారు. దేశంలో ఎర్రజెండా అవసరం ఎంతైనా ఉందని ప్రశ్నించే పార్లమెంటు సభ్యులు కమ్యూనిస్టులేనని అన్నారు. కమ్యూనిస్టులను పార్లమెంటుకు పంపితే ప్రజా సమస్యలపై నిలదీస్తారని తెలిపారు. సిపిఎం కు ఓటేస్తే గతంలో ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చిన ఘనత కమ్యూనిస్టులు దేనని అన్నారు. నేడు పెట్టుబడుదల దారుల చేతుల్లోకి అధికారం వెళ్తే దేశాన్ని దోపిడీ చేయడానికి చూస్తారని పేద ప్రజల నాయకుడికి ఓటు వేస్తే పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడుతారని అన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య శివన్నగూడెం గ్రామ కార్యదర్శి మహిళా సత్తయ్య నాయకులు అపనగోని యాదయ్య పళ్ళ నరసింహ మానుపాటి యాదయ్య ప్రకాష్ నరేందర్ గుణగోని నగేష్ సోమయ్య శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సీతారాముల కల్యాణంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**గుండాల, క్విక్ టుడే :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణంలో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బిర్లా ఐలయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరామనవమి సందర్భంగా సీతారామచంద్రుల ఆశీస్సులు ఎల్లప్పుడు ఆలేరు నియోజకవర్గం పై ఉండాలని సీతారాంపురం గ్రామ ప్రజలు స్వామి వారి పేరుని గ్రామా నికి పెట్టుకొని కలిసి గట్టిగా స్వామివారి కళ్యాణం నిర్వహించుకోవడం అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమ లో మీ అందరితో కలిసి పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చలపతిరావు, శోభారాణి, సింగల్ విండో చైర్మన్ లింగాల బిక్షం, సీతారాంపురం గ్రామస్తులు నాయకులు చిందాం ప్రకాష్, పొడి చే టి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# గుండాల మండల వ్యాప్తంగా శ్రీరామనవమి వేడుకలు

## ఘనంగా శ్రీ సీతా రాముల కళ్యాణం





**గుండాల, క్విక్ టుడే:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాలలో శ్రీ సీతా రామచంద్రస్వామి కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రాములవారి ఉత్సవ విగ్రహాలు గ్రామంలో భజన కోలాటం భక్తుల విన్యాసాలతో గ్రామంలో ఊరేగింపు జరిపారు భక్తులు కాషాయ జండాలతో జైశ్రీరామ్ నినాదంతో ప్రాంతమంతా మారు మోగింది అనంతరం రామాలయం ముందు ఉన్న కళ్యాణ మండపంపై సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో వేద పండితులు ఉప్పుల రమేష్ శర్మ అనిల్ శర్మలు పాల్గొని వందలాది మంది భక్తుల మధ్యన స్వామివారి కళ్యాణం వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు ప్రజలు ముఖ్యంగా మహిళలు భక్తి భావంతో మంగళహారతులు కొబ్బరికాయలు, తలంబ్రాలతో స్వామివారి దర్శించుకుని తరించారు అనంతరం కళ్యాణానికి హాజరైన భక్తులకు రాసుకచ్చుల గౌరీ కమలయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు శేషాద్రి శ్రీనివాస్ నరసమ్మలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు హాజరైన భక్తులందరికీ ఆనవాయితీలో భాగంగా ఆంజనేయ స్వామి గుడిలో బెల్లం మిరియాలు తో చేసిన బెల్లం పానకం వడపప్పు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుంచాల సుశీల అంజిరెడ్డి, మాజీ సర్పంచ్ చిందం వరలక్ష్మి ప్రకాష్, దీటి సుబ్రహ్మణ్యం, దీటి గణేష్, బుక్క నవీన్, ఆవుల సాయి తేజ, వెంపటి సురేష్, వెంపటి శ్రీనివాస్, జిట్ట గణేష్, శ్రీ సీతారాముల చంద్రస్వామికళ్యాన వేడుకకు ప్రజలు రామభక్తులు పెద్దఎత్తున పోటెతి తదితరులు పాల్గొనీ విజయవంతం చేశారు.

(మొదటి పేజీ తరువాయి)

## రాష్ట్రమంతటా సాధారణ వర్షపాతం

ములుగు, భూపాలపల్లి, వరంగల్, హనుమకొండతోపాటు నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లోని కొంత భాగంలో అధిక వర్షపాతం నమోదవుతుందని తెలిపింది. ఈ మేరకు జూన్- సెప్టెంబరు నెలల మధ్య వర్షాల ప్రభావంపై హైదరాబాద్ వాతావరణశాఖ నివేదిక విడుదల చేసింది. 'ఎల్ నినో పరిస్థితులు జూన్ నాటికి పూర్తిగా బలహీనపడతాయి. లానినా పరిస్థితులు జులైలో పుంజుకుంటాయి. నైరుతి రుతుపవనాలు జూన్ 8, 11వ తేదీల మధ్య రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయని భావిస్తున్నాం. ఆ వెంటనే వానలు ప్రారంభమై జులైలో భారీ వర్షాలు నమోదవుతాయి. ఆగస్టులో సాధారణ రీతిలో కొనసాగుతూ.. తిరిగి సెప్టెంబరులో అధికంగా కురుస్తాయి' అని నివేదికలో పేర్కొంది. గతేడాది రుతుపవనాల రాక ఆలస్యం కావడం, లెక్కకు మించి వానల విరామ కాలాలు నమోదవడంతో సాగుకు విఘాతం కలిగింది. ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు నిండుకుని క్షామ పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ దఫా మాత్రం అలా ఉండదని వాతావరణశాఖ నిపుణులు సూచిస్తున్నారు.

## అయోధ్యలో అద్భుత ఘట్టం ఆవిష్కరణ

విగ్రహం నుదుటిపై తిలకం వలే 58 మిల్లీమీటర్ల పరిమాణంలో కొన్ని నిమిషాల పాటు ప్రసరించాయి. మూడో అంతస్తు నుంచి గర్భగుడిలోని బాలరాముడి విగ్రహం నుదుటిపై సూర్యకిరణాలు ప్రసరించేలా అయోధ్య ఆలయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరిమిత సంఖ్యలో పైపులు, కుంభాకార, పుటాకార కటకాలతో ఒక వ్యవస్థను రూపొందించారు. ఆలయ శిఖర భాగంలో సూర్యకాంతి గ్రహించేందుకు ఒక పరికరాన్ని ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి పైపులోపలికి కాంతి ప్రసరించి తిలకంగా కన్పించింది. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్(ఐఐఏ) శాస్త్రవేత్తలు, పరిశోధకుల సాయంతో కేంద్ర భవన నిర్మాణ పరిశోధన సంస్థ(సీబీఆర్ఐ) శాస్త్రవేత్తలు ఆలయాన్ని ప్రత్యేకంగా నిర్మించారు.ప్రతి శ్రీరామ నవమి రోజున శ్రీరాముడి విగ్రహంపై ఈ తిలకం దిద్దేలా ఏర్పాట్లు చేశారు. అయితే, ఏటా సూర్యకిరణాలు అక్కడే ఎలా పడతాయి? వాతావరణంలో మార్పులు వస్తుంటాయి కదా? గ్రహాల పరిభ్రమణం, సమయం ఒకేలా ఉంటుందా? అన్న ప్రశ్నలు తెరపైకి వచ్చాయి. ఈ సమస్యను అధిగమించేందుకు గడియారంలో ముల్లులు తిరిగేందుకు ఉపయోగించే పరిజ్ఞానం తరహాలో గేర్ టీత్ మెకానిజం వినియోగించారు. సూర్యకాంతిని గ్రహించే పరికరం వద్దే మరో పరికరం ఉంచారు. ఇది కాంతిని గ్రహించే అద్దాన్ని 365 రోజులు స్వల్పంగా కదుపుతూ ఉంటుంది. మళ్లీ నవమి రోజు వారు అనుకున్న చోటుకు తీసుకొస్తుంది. అంతకుముందే ఏటా శ్రీరామనవమి వచ్చే కాలాన్ని సెకన్లతో సహా లెక్కలు వేశారు. ఈ లెక్కల సాయంతో సూర్యకిరణాలు ప్రసరింపజేసే పరికరాలు, వ్యవస్థను రూపొందించారు. ఈ వ్యవస్థ 19 ఏళ్లు నిరాటంకంగా పనిచేస్తుంది. ఆ తర్వాత మరోసారి సమయాన్ని సరిచేయాలని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇకపోతే శ్రీరామనవమి వేడుకలతో ఆధ్యాత్మిక శోభతో అయోధ్య పరవశించింది. రామ్ లల్లా సూర్య తిలకం కార్యక్రమానికి ముందు ఆలయ అర్చకులు బాల రాముడికి దివ్య అభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. రామనవమి సందర్భంగా తెల్లవారుజామునే ఆలయం తెలిచి భక్తులకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. భక్తులు పోటెత్తడంతో అర్థరాత్రి వరకు ఆలయం తెరిచే ఉంటుందని, మొత్తం 19 గంటల పాటు దర్శన ఏర్పాట్లు కల్పిస్తామని ఆలయ పూజారులు తెలిపారు. ఈ క్రమంలో తెల్లవారు జామున నిర్వహించిన అభిషేకం కార్యక్రమం వేద మంత్రోచ్ఛరణల నడుమ వైభవంగా జరిగింది. ఇందుకు సంబంధించిన చిత్రాలను ఆలయ అధికారులు ఎక్స్ లో పోస్ట్ చేశారు. మరోవైపు.. రామనవమి సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. ఐదు శతాబ్దాల నిరీక్షణ ఫలించి రామ మందిరంలో బాల రాముడిని పూజించే భాగ్యం లభించిందని ప్రధాని చెప్పారు. ఈ శుభ సందర్భంలో నా హృదయం భావోద్వేగం, కృతజ్ఞతతో నిండిపోయాయన్నారు. ఈ ఏడాది నేనూ, లక్షలాది మంది నా దేశ ప్రజలు అయోధ్యలో రామ్ మందిరాన్ని దర్శించుకున్నాం. ఈ జ్ఞాపకాలు ఇప్పటికీ నాలో శక్తిని నింపుతాయి అని ప్రధాని ట్వీట్ చేశారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణోత్సవం

సీతారాముల కళ్యాణోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు నిర్వహించారు. ఉదయం 10:30 గంటలకు కళ్యాణోత్సవం ప్రారంభం అవగా.. అభిజిత్ లగ్నంలో సీతారామయ్యలకు రుత్వికులు జీలకర్ర బెల్లం పెట్టారు. ఆపై సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్యధారణ చేశారు. తరువాత తలంబ్రాల కార్యక్రమం జరిగింది. అనంతరం జరిగే కార్యక్రమాలను అర్చకులు సంప్రదాయ బద్ధంగా పూర్తి చేశారు. ఈ వేడుకల్లో భాగంగా స్వామిఅమ్మవార్లకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పట్టువస్త్రాలను సమర్పించారు. కల్యాణం సందర్భంగా సీతారామచంద్రస్వామి వారలకు ప్రభుత్వం తరఫున రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల సందర్భంగా బుధవారం తెల్లవారు జామునే ఆలయ ద్వారాలను తెరిచి అర్చకులు.. రామయ్యకు సుప్రభాత సేవ జరిపారు. అనంతరం తిరువారాధన, ఆరగింపు, మంగళ శాసనం, అభిషేకం ఆ తర్వాత ధ్రువమూర్తులకు కల్యాణం నిర్వహించారు. తర్వాత కల్యాణ మూర్తులను పల్లకీలో ఉంచి మంగళవాయిద్యాల మధ్య మిథిలా మైదానంలోని కల్యాణ మండపానికి వేంచేపు చేశారు. రజత సింహాసనంపై సీతారామచంద్ర స్వాములను ఆసీనులను చేశారు. తిరువారాధన, విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం నిర్వహించి మండప శుద్ధి చేశారు. 'యుంజానహః ప్రథమం' అనే మంత్రాని పఠిస్తూ వేద పండితులు ప్రజా సంపతర్థ్యం 'శ్రీయం ఉద్వాః హిష్షే' అన్న సంకల్పంతో స్వామి వారికి ఎదురుగా సీతమ్మను కూర్చోబెట్టి కన్యావరణలు జరిపారు. మోక్షబంధం, ప్రతిసర బంధనం, ద్వితీయ సువర్ణ యజ్ఞోపవీత ధారణ గావించారు. వధూవరుల వంశ గోత్రాలకు సంబంధించి ప్రవరలు వినిపించారు. అనంతరం ఆశీర్వచనం, పాద ప్రక్షాళన, పుష్పాదక స్నానం జరిపి వరపూజ కార్యక్రం జరిపారు. కల్యాణం సందర్భంగా సంప్రదాయబద్ధంగా భక్తరామదాసు చేయించిన పచ్చల పతకం, చింతాకు పతకం, కలికితురాయి, రామమాడ తదితర ఆభరణాలను రామయ్యకు, సీతమ్మకు, లక్ష్మణ స్వామికి ధరింపజేశారు.అర్చక స్వాములు స్వామి వారికి నూతన వస్త్రాలను అలంకరించారు. అభిజిత్ లగ్నం సమయంలో సీతారాముల ఉత్సవమూర్తుల శిరసుపై జీలకర్రబెల్లం ఉంచి.. అనంతరం భక్తరామదాసు చేయించిన మంగళ సూత్రాలతో సూత్రధారణ, తలంబ్రాల కార్యక్రమం నిర్వహించారు.

## సిఎం రేవంత్‌పై అనుచిత వ్యాఖ్యలు

ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కేసీఆర్‌పై కాంగ్రెస్ నేత నిరంజన్ రెడ్డి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయగా కేసీఆర్‌కు ఈసీ నోటీసులు జారీ చేసింది. గతసారి కూడా అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతిపక్ష పార్టీలపై కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారని అప్పట్లో ఈసీకి ఫిర్యాదు చేశారు. దీంతో ఎలక్షన్ కమిషన్ సీరియస్ అయింది. కేసీఆర్, కేటీఆర్ కు కూడా నోటీసులు జారీ చేసింది. తాజాగా పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అనుచిత వ్యాఖ్యలతో అన్ని రాజకీయ పార్టీలు ముందుకు వెళుతుండడంతో ఈసీ సీరియస్‌గా ఉంది. ఈ నేపథ్యంలో సిరిసిల్లలో కేసీఆర్ నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో కాంగ్రెస్, సీఎం రేవంత్ రెడ్డిపై కేసీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. గురువారం నుంచి నామినేషన్ల స్వీకరణ పక్రియ ప్రారంభం కానుంది. తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయనుంది. అభ్యర్థులు దరఖాస్తు చేసుకోడానికి ఏప్రిల్ 25 వరకు అవకాశముంది. మే 13న పోలింగ్... జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. ఎన్నికల నిర్వహణ కోసం ఎలక్షన్ కమిషన్ అన్ని ఏర్పాట్లు చేసింది. కాగా షెడ్యూల్ విడుదల అయిన నాటి నుంచి పోలీసులు దాదాపు రూ. వంద కోట్లకు పైగా నగదు సీజ్ చేశారు. ఇప్పటికే 17 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ, బీఆరెస్ పార్టీలు ప్రకటించాయి. అధికారి పార్టీ కాంగ్రెస్ 14 చోట్ల అభ్యర్థులను ఖరారు చేసింది.

## నేడు నాలుగోదశ ఎన్నికలకు నోటిఫికేషన్

ప్రాంతాలలో 96 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్ (25 స్థానాలు), తెలంగాణ (17), బిహార్ (5), ఝార్ఖండ్ (4), మధ్యప్రదేశ్ (8), మహారాష్ట్ర (11),
ఒడిశా (4), ఉత్తర్ ప్రదేశ్ (13), పశ్చిమ బెంగాల్ (8), జమ్మూకాశ్మీర్ (1). గురువారం ఆంధప్రదేశ్, తెలంగాణలో ఎన్నికలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ కానుంది. అదే రోజు నుంచి అంటే 18 నుంచే అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఏప్రిల్ 25 వరకూ నామినేషన్లు దాఖలుకు గడువు ఇచ్చారు. ఈ 26న నామినేషన్ల పరిశీలన చేపడతారు. చివరికి ఈ నెల 29న నామినేషన్ల ఉప సంహరణతో ఈ పక్రియ పూర్తి అవుతుంది. నాలుగో దశలో ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణలలో మే 13న ఎన్నికలు జరగనున్నాయి. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్ సభ స్థానాలకు, తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలతో పాటు ఖాళీ అయిన సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానానికి ఇదే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4 న ఓట్లు లెక్కించి, విజేతల్ని ఇసి ప్రకటించనుంది. ఈ క్రమంలో గురువారం ఏపీ, తెలంగాణ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. అదేరోజు నామినేషన్ల పక్రియ ప్రారంభం కానుంది. నామినేషన్లు దాఖలుకు తుది గడువు - ఏప్రిల్ 25. ాామినేషన్ల పరిశీలన - ఏప్రిల్ 26, నామినేషన్ల ఉప సంహరణ - ఏప్రిల్ 29, ఎపీ, తెలంగాణలో ఎన్నికలు - మే 13న నిర్వహిస్తారు. తొలిదశలో ఏప్రిల్ 19న 21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో ఎన్నికలు జరుగుతాయి. మొత్తం 102 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది. 2వ దశ ఎన్నికలు- ఏప్రిల్ 26న నిర్వహించనున్నారు. అభ్యర్థుల నామినేషన్ల గడువు ఏప్రిల్ 4తో ముగిసింది. రెండవ దశలో 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 89 స్థానాల్లో ఎన్నికలు జరుగుతాయి. ఫేజ్ 3 ఎన్నికలు- మే 7న పోలింగ్.. కాగా, అభ్యర్థుల నామినేషన్ల గడువు ఏప్రిల్ 19తో ముగియనుంది. మూడో దశలో భాగంగా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 94 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరగనుంది.
4వ దశ ఎన్నికలు- మే 13న ఓటింగ్ జరగనుండగా.. అభ్యర్థుల నామినేషన్ల తుది గడువు ఏప్రిల్ 25తో ముగియనుంది. నాల్గవ దశలో 10 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో 96 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. 5వ దశ ఎన్నికలు- మే 20న పోలింగ్ నిర్వహించనుంది. మే 3 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. ఐదవ దశలో 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 49 లోక్‌సభ స్థానాలకు పోలింగ్6వ దశ ఎన్నికలు- మే 25న ఎన్నికలు ఉండగా.. మే 6తో అభ్యర్థుల నామినేషన్ల గడువు ముగియనుంది. ఆరవ దశలో 7 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 57 లోక్ సభ స్థానాలకు ఎన్నికలు ఉంటాయి. 7వ దశ ఎన్నికలు- జూన్ 1న పోలింగ్ జరగాల్సి ఉండగా.. అభ్యర్థుల నామినేషన్ల గడువు మే 14తో ముగియనుంది. ఏడవ దశలో 8 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి 57 లోక్ సభ స్థానాలకు పోలింగ్ జరుగుతుంది. జూన్ నాలుగున కౌటింగ్ చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారు.

## ఈశాన్య రాష్ట్రాలను నిర్లక్ష్యం చేసిన కాంగ్రెస్

ఇదే కాంగ్రెస్ ఉంటే నెలకు రూ.5వేల రూపాయల బిల్లు వచ్చేది. ఈశాన్య రాష్ట్రాలను అవినీతికి హబ్‌గా కాంగ్రెస్ మార్చింది. త్రిపుర భవిష్యత్తును కమ్యూనిస్టులు పూర్తిగా పాడు చేశారు'అని మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అనుసరించే 'లూట్ ఈస్ట్ పాలసీ'లో లూట్.. దోపిడీ ఉందని సెటైర్లు వేశారు. తమది యాక్ట్ ఈస్ట్ పాలసీ అని, చెప్పింది చేస్తాం అని ప్రధాని మోదీ వివరించారు. గతంలో త్రిపురలో మొబైల్ టవర్స్ సరిగా పనిచేసేవి కాదని ప్రధాని మోదీ గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రంలో 5జీ నెట్ వర్క్ చక్కగా వస్తుందని వివరించారు. నాణ్యమైన నెట్ వర్క్ అందిస్తూ.. నెలకు మొబైల్ బిల్ అందుబాటులో అందజేస్తున్నామని తెలిపారు. ఎంత నెట్ వాడినప్పటికీ నెలకు రూ.400 నుంచి రూ.500 వరకు బిల్ వస్తుందని వివరించారు. ఇలాంటి ఉత్తమ నెట్ మీకు కాంగ్రెస్ ప్రభుత్వం రూ.4 వేల నుంచి రూ.5 వేల వరకు ఛార్జీ చేసేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఈశాన్య రాష్ట్రాలను అవినీతి మయం చేసిందని ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. ఈశాన్య రాష్ట్రాల ప్రయోజనాల కోసం కాంగ్రెస్ పార్టీ పాటు పడలేదని విమర్శించారు. తర్వాత కమ్యూనిస్టులు మరింత నాశనం చేశారని మండిపడ్డారు. దేశంలో 3 కోట్ల నూతన గృహాలు నిర్మించబోతున్నామని పేర్కొన్నారు. త్రిపురలో పేద ప్రజలకు అందులో భాగస్వామ్యం ఉంటుందని హామీ ఇచ్చారు.

## అవినీతికి ఛాంపియన్ ప్రధాని మోడీ

సమావేశం నిర్వహించారు. ప్రధాని మోదీ ఇచ్చిన ఇంటర్వ్యూ స్క్రిప్ట్ అని విమర్శించారు. పారదర్శకత కోసం ఎన్నికల బాండ్లను తీసుకొచ్చామని ప్రధాని మోదీ చెప్పారు. అదే నిజమైతే ఆ వ్యవస్థను సుప్రీంకోర్టు ఎందుకు రద్దు చేసిందని ప్రశ్నించారు. 'ఇది ప్రపంచంలోనే అతిపెద్ద దోపిడీ పథకం. దేశంలోని వ్యాపారవేత్తలందరూ దీన్ని అర్థం చేసుకున్నారు. ప్రధానమంత్రి ఎంత స్పష్టత ఇవ్వాలనుకున్నా దాని వల్ల ఎటువంటి ఉపయోగం లేదు. ఎందుకంటే ప్రధాని అవినీతికి నాయకుడని దేశం మొత్తానికి తెలుసు' అని రాహుల్ గాంధీ రాహుల్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎలక్టోరల్ బాండ్ల పథకాన్ని ఈ ఏడాది ప్రారంభంలో సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ పథకంపై స్పందించిన మోదీ ప్రతిపక్షాలు అసత్యాలను ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు.

## జాబిల్లిపై కాలుపెట్టే వరకు ప్రయత్నాలు

### తదుపరి పరిశోధనలు కొనసాగిస్తూనే ఉంటాం

### ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ వెల్లడి

**అహ్మదాబాద్,ఏప్రిల్17:** అందని ద్రాక్షగా ఉన్న చందమామ దక్షిణ ధ్రువంపైకి విజయవంతంగా ల్యాండర్‌ను దింపి అంతరిక్ష రంగంలో సరికొత్త చరిత్రను లిఖించింది భారత్. ఈ ప్రయోగం గురించి తాజాగా దేశ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ మరోసారి స్పందించారు. భవిష్యత్తుల్లోనూ మరిన్ని జాబిల్లి యాత్రలు చేపడతామని చెప్పారు. అహ్మదాబాద్‌లో ఆస్ట్రోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా నిర్వహించిన కార్యక్రమంలో ఇస్రో ఛైర్మన్ పాల్గొన్నారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. 'చంద్రయాన్-3 విజయవంతమైంది. దాన్నుంచి డేటాను సేకరించి శాస్త్రీయ అధ్యయనం చేస్తున్నాం. ఇక, జాబిల్లిపై భారతీయుడు అడుగుపెట్టేంతవరకు చంద్రయాన్ సిరీస్‌లను కొనసాగించాలని అనుకుంటున్నాం. అంతకంటే ముందు ఇంకా చాలా సాంకేతికతలపై పట్టు సాధించాలి. అక్కడికి వెళ్లి తిరిగి రావడంపై పరిశోధనలు చేయాలి. తదుపరి మిషన్‌లో దీన్ని ప్రయత్నిస్తాం అని వెల్లడించారు.
భారత్ త్వరలో చేపట్టబోయే గగన్‌యాన్ గురించి సోమనాథ్ మాట్లాడారు. 'దీనికంటే ముందు ఈ ఏడాది ఓ మానవరహిత మిషన్‌ను చేపట్టనున్నాం. ఏప్రిల్ 24న ఎయిర్‌డ్రాప్ వ్యవస్థను పరీక్షించనున్నాం. ఆ తర్వాత వచ్చే ఏడాది మరో రెండు మానవరహిత యాత్రలను చేపట్టబోతున్నాం. అన్నీ అనుకూలిస్తే 2025 చివరికి గగన్‌యాన్ ప్రయోగం చేపడతాం అని పేర్కొన్నారు. గగన్‌యాన్ మిషన్ కోసం ఇప్పటికే నలుగురు వ్యోమగాములను ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఇటీవల ఈ ప్రాజెక్టులో ఇస్రో కీలక ముందడుగు వేసింది. మనుషులను సురక్షితంగా తీసుకెళ్లడానికి అనువైన అఇ20 క్రయోజనిక్ ఇంజిన్‌ను సిద్ధం చేసింది. ఈ ప్రయోగంతో వ్యోమగాములను 400 కిలోమీటర్ల ఎత్తులో భూకక్ష్యలోకి పంపుతారు. ఇందుకోసం ఎల్‌వీఎం-మార్క్3 రాకెట్‌ను ఉపయోగించనున్నారు. దాదాపు 3 రోజుల తర్వాత భూమికి తిరిగొస్తారు. తిరుగు ప్రయాణంలో వ్యోమనౌక సముద్ర జలాల్లో ల్యాండ్ అవుతుంది.

## రాష్ట్రంలో పెరుగనున్న ఉష్ణోగ్రతలు

### పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక

**హైదరాబాద్,ఏప్రిల్17:**తెలంగాణ రాష్ట్రంలో కింది స్థాయి గాలులు దక్షిణ, ఆగ్నేయ దిశ నుంచి వీస్తున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. రాష్ట్రంలో పొడి వాతావరణం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. 2 రోజులు తెలంగాణ రాష్టంలో కొన్ని జిల్లాలలో అక్కడ అక్కడ గరిష్ట ఉష్ణోగ్రత్తలు క్రమేణా 2 నుంచి 3 డిగ్రీల సెంటిగ్రేడ్ వరకు పెరిగే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కొన్ని జిల్లాలలో అక్కడక్కడ వడగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేశారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో అక్కడక్కడ వేడిగాలులు వీచే అవకాశం ఉంది. ఈ ప్రాంతాల్లో ఎల్లో అలర్ట్ జారీ చేశారు. హైదరాబాద్ లో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు వరుసగా 40 డిగ్రీలు, 27 డిగ్రీలుగా ఉండే అవకాశం ఉంది. ఉపరితల గాలులు గంటకు 6 నుంచి 8 కిలో మీటర్ల వేగంతో నైరుతి దిశగా ఉండే అవకాశం ఉంది. నిన్న గరిష్ఠ ఉష్ణోగ్రత 39.1 డిగ్రీలు, కనిష్ఠ ఉష్ణోగ్రత 27.1 డిగ్రీలుగా నమోదైంది. 39 శాతంగా గాలిలో తేమ శాతం నమోదైంది. రాయలసీమ మీద ఉన్న ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 1.5 కిలో మీటర్ల ఎత్తులో ఉంది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణలో దక్షిణ దిశగా గాలులు వీస్తున్నాయి. ఈ వాతావరణ ప్రభావంతో ఉత్తర కోస్తాంధ్ర, యానం ప్రాంతాల్లో వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడవచ్చు. దక్షిణ కోస్తాంధ్రలో వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉంది. రాయలసీమలోనూ వాతావరణం పొడిగా ఉండే అవకాశం ఉంది. వేడి, తేమ, అసౌకర్యమైన వాతావరణం ఒకటి లేదా రెండు చోట్ల ఏర్పడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. వడగాలులు రాయలసీమలో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. తెలంగాణలో రాగల మూడురోజుల్లో పలు చోట్ల వడగాలులు వీస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. రెండు మూడు డిగ్రీల ఉష్ణోగ్రత పెరిగే అవకాశాలున్నాయని చెప్పింది. అదే సమయంలో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. 17న మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహమూబాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ వడగాలులు వీస్తాయని తెలిపింది. 18న ఆసిఫాబాద్, మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాల్లో19న ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలో వడగాల్పులు వీస్తాయని చెప్పింది. 20న రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని తెలిపింది.

## ప్రగతినగర్ లో పలు సమస్యలు పరిష్కరించిన సీనియర్ నాయకురాలు సువర్ణ



**కూకట్ పల్లి : ఏప్రిల్ 17, :**
కూకట్ పల్లి డివిజన్ ప్రగతీనగర్ సీనియర్ నాయకురాలు ఎం. సువర్ణ బస్తీలోని మంచి నీటి లో డ్రైనేజీ మురుగు నీరు కలుస్తుండడంతో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి బాగు చెయించారు. వేసవిలో నీటి ఎద్దడిని దృష్టిలో పెట్టుకుని ప్రతీ ఒక్కరూ నీటిని వృధా చేయకుండా జాగ్రత్తగా వాడుకోవాలన్నారు

గత 35 సంవత్సరాలుగా కాలనీ అధ్యక్షురాలుగా వార్డు మెంబర్గా బస్తీలో ప్రతీ ససమ్యను తాను దగ్గరుండి పరిష్కారానికి స్థానిక ఎమ్మెల్యే, డివిజన్ కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ , వాటర్ వర్క్స్ వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించామని తెలిపారు
కార్యక్రమంలో అరుణ , అనిత లక్ష్మి, సరళ, తారమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యదేచ్చగా ఇసుక దందా కొరవడిన అధికారుల పర్యవేక్షణ





**బెజ్జూరు: ఏప్రిల్ 17,**
కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు, పెంచికలపే ట్ మండలంలో ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. ప్రతిరోజు ఉదయం నుండి రాత్రి వరకు ప్రాణహిత చేవెళ్ల కెనాల్ మొరం మట్టితో పాటు, రాత్రి – పగలు ఇదే జోరుగా ఇసుక దందా కొనసాగుతుంది. మండలంలోని లంబాడిగూడా, పోతపెల్లి, బారెగూడ గ్రామపంచాయతీ పరిధిలో మట్టితో పాటు వాగుల నుండి ఇసుకను ఎలాంటి అనుమతులు లేకుండా తీసుకుపోయి, అధిక ధరలకు అమ్ముకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. ఇంత జరుగుతున్న మైనింగ్, రెవెన్యూ, పోలీసు అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. వాగుల నుండి ఇసుకను ప్రతిరోజు పదుల సంఖ్యలో ట్రాక్టర్ల తో ఇసుక మాఫియా అక్రమంగా తరలించడంతో భూగర్భ జలాలు అడుగంటి, త్రాగేందుకు నీరు కూడా కరువయ్యా యని మండల ప్రజలు అని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఇప్పటికైనా స్పందించి అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ నామ నవమి ముస్లిం మైనార్టీలు రామభక్తులకు పానకం పంపిణి

**ఖమ్మం: ఏప్రిల్ 17, :**ఇందిరానగర్ పర్ణశాల ఆలయ ప్రాంగణంలో శ్రీ నామ నవమి సందర్భంగా ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో రామ్ భక్తులకు పానకం ,మజ్జిగ, పులిహోర తదితర ప్రసాదాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఫోర్త్ టౌన్ మైనార్టీ అధ్యక్షుడు యాకూబ్ పాషా మాట్లాడుతూ.. భారత దేశంలో ఉన్నటువంటి ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా దేశంలో ఉన్నటువంటి ప్రజలందరూ కూడా భిన్నత్వంలో ఏకత్వం, హిందూ ముస్లిం భాయి భాయి అనే నినాదంతో వారు ఇంద్రానగర్ సీతారామ ఆలయం పర్ణశాల ప్రాంగణంలో సూచించారు. దేశంలో జరుగుతున్నటువంటి మత రాజకీయాలకు కనువిప్పుగా జరిగే విధంగా వారు ఇప్పుడు ఉన్నటువంటి రాజకీయాలకు మతాలకు – కులాలకు ఎటువంటి సంబంధం లేదు అనే విధంగా పాలన చేయాలని ప్రధానమంత్రి మోడీ ని వారు కోరడం జరిగింది. దయచేసి మీ కంటే ముందు 14 మంది ప్రధాన మంత్రులుగా పనిచేశారు, ఏ ఒక్క ప్రధానమంత్రి కూడా ఈ విధంగా ముస్లిం దళితులపై దాడులు జరపలేదు. కానీ మీ పాలనలో జరిగాయి.
వారిపై దాడులు ,ఇకనైనా మీరు మీ ప్రవర్తన మార్చుకొని సత్ప్రవర్తనగా మెలుగుతారని మేము



ఆశిస్తున్నాం. ప్రత్యేకంగా ప్రధానమం
త్రి భారతీయ జనతా పార్టీకి సంబంధించిన కార్యకర్తలు అందరికీ కూడా వారు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలియజేశారు. మనందరం కలిసి మెలిసి ఉండాలని ఉద్దేశంతో వారు శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యం.డి. నవిద్ అసహర్, మహమ్మద్ సాబీర్, మహమ్మద్ సమీర్, షేక్ రియాజ్, యం.డి. బాబా, ముజామిల్, ఎస్.కె.ఇస్మాయిల్, ఎస్.కె. ఇమ్రాన్, కాలిద్, యాసిన్, కాంగ్రెస్ పార్టీ 9వ డివిజన్ ప్రెసిడెంట్ దొడ్డ ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ యూత్ సంఘం లీడర్ రావులపాటి నిఖిల్, కాంగ్రెస్ యూత్ లీడర్ గుర్రం రాకేష్, కుమ్మరి కుంట్ల విక్రం, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి నానబాల.రామకృష్ణ, పదవ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యూత్ లీడర్ షకీల్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# తక్కువేమి మనకు రాముండొక్కడుండు వరకూ...!

### నేత్రపర్వం నీలమేఘశ్యాముని కల్యాణోత్సవం పట్టు వస్త్రాలను బహుకరించిన మంత్రి పొంగులేటి, మాధురి దంపతులు పాల్గొన్న సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు

**భద్రాచలం :లిఏప్రిల్ 17,**
అందరి బంధువు... ఆదుకునే ప్రభువు... భద్రాచల రామయ్య కల్యాణ మహోత్సవాన్ని అభిజిత్ లగ్నంలో కనుల పండువగా నిర్వహించారు. నేత్రపర్వంగా సాగిన ఈ తంతులో తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, మాధురి దంపతులు హాజరై నీలమేఘశ్యాముని కల్యాణోత్సవానికి పట్టు వస్త్రాలను బహుకరించారు. మంగళ వాయిద్యాలు... వేదవండితుల మంత్రోచ్ఛరణల నడుమ జరిగిన సీతారాముల కల్యాణ వేడుకను లక్షలాది మంది భక్తులు తిలకించి పులకించారు. ఈ కల్యాణ క్రతువును మంత్రి సోదరుడు



పొంగులేటి ప్రసాద్ రెడ్డి, శ్రీలక్ష్మి దంపతులు కూడా హాజరై వీక్షించారు.

## కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా “ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గా పత్తి కుమార్



**వరంగల్ : ఏప్రిల్ 17,** :కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య ఉత్తర్వులు జారీ చేశారు.గ్రేటర్ వరంగల్ వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ కాశీబుగ్గ ప్రాంతంలోని ఏనుమాములలోని బాలాజీ నగర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పత్తి కుమార్ పార్టీ కార్యకలాపాలలో చెరుకైన వ్యక్తిగా ఉంటూ..పార్టీకి సంబంధించిన ప్రతీ సమావేశానికి హాజరవుతూ.. కేవలం వర్ధన్నపేట నియోజకవర్గమే గాక, వరంగల్ జిల్లాలోని నగరాలు, గ్రామాల నాయకులతో కార్యకర్తలతో అనేక సందర్భాలలో సమావేశాలు ఏర్పాటు చేసి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికై అహర్నిశలు శ్రమిస్తున్నందున, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పత్తి కుమార్ ను గుర్తించి, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు నగర గారి ప్రీతంకి ఆదేశానుసారం, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య బుధవారం వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా పత్తి కుమార్ ను నియమిస్తూ..ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. అనంతరం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పత్తి కుమార్ కు నియామకపు పత్రం అందజేయడం జరిగింది. అదేవిధంగా వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ను కలిసి ఆశీర్వచనం తీసుకున్న పత్తి కుమార్ అనంతరం మాట్లాడుతూ.. పార్టీ కోసం కష్టపడ్డ ప్రతీ ఒక్క నాయకుడిని కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎన్నటికైనా గుర్తింపునిస్తుందని అన్నారు. నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు నగర గారి ప్రీతం జిల్లా అధ్యక్షుడు, డిసిసి వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ,నరుకుడు వెంకటయ్య , పదవి రావడానికి సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు మిత్రులందరికీ పత్తి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు, కొండా సురేఖ, భట్టి



**వరంగల్::ఏప్రిల్ 17,**
వరంగల్ తూర్పు ఎమ్మెల్యే మంత్రి కొండా సురేఖ బుధవారం శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచల క్షేత్రంలోని మిథిలా స్టేడియంలో నిర్వహిస్తున్న శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవానికి అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క,మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి అశేషంగా హాజరైన భక్తుల మధ్య కూర్చొని శ్రీ సీతారాముల కల్యాణ వైభోగాన్ని కనులారా తిలకిస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ మంత్రి శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లాలని భగవంతున్ని ప్రార్థించారు.జిల్లా అధ్యక్షులు జిల్లా ఇన్చార్జిలు మండల అధ్యక్షులు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మహిళ నాయకురాలు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చిసీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కనులారా తిలకించారు

## సి పి ఐ, జిల్లా నాయకులు, యార్లగడ్డ. భాస్కరరావు అస్వస్థత, పరామర్శించిన ఎమ్మెల్యే జారే



**భద్రాద్రి,దమ్మపేట : ఏప్రిల్ 17, :**
దమ్మపేట పట్టణ కేంద్రంలో సి పి ఐ జిల్లా జిల్లా నాయకులు యార్లగడ్డ. భాస్కరరావు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్లో చికిత్స తీసుకోని, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకొంటున్న, యార్లగడ్డ. భాస్కరరావు ను పరామర్శించిట్రీట్మెంట్ విషయంలో అధైర్య పడవద్దని, తన నుంచి సహాయ సహకారాలు వుంటాయని, జాగ్రత్తగా ఉండాలని బరోసా ఇచ్చిన ఎమ్మెల్యే జారే. ఆదినారాయణ.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు. సి పి ఐ పార్టీ నియోజకవర్గ నాయకులు, పత్రిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాముల కల్యాణం ఘనంగా జరుపుకున్నా గిరిజనులు





**బెజ్జూర్: ఏప్రిల్ 17,**
బెజ్జూర్ మండలం కోరేతగూడ మారుమూల గిరిజన అడవి ప్రాంతంలో వెలిసి ఉన్న ఎన్నో ఏండ్ల నాటి సీతారాముల విగ్రహాలను గుర్తించి ఈ ఎడాది కొరెతగూడ గ్రామ గిరిజన ప్రజాలు సీతారాముల కల్యాణం ఘనంగా జరిపించారు ఈ కల్యాణ మహోత్సవంలో గ్రామ పెద్దలు కోరేత తులసిరా%శీ%, పెదం రాజారాం, కోరేత మల్లేష్, ఆత్రం సంతోష్,కోరేత ఇస్తారి, నందారం, బలికేరావు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదంలో సామాగ్రి దగ్ధం...



**కొమరం బీమ్ ఆసిఫాబాద్ :ఏప్రిల్ 17, :**
కొమరం బీమ్ జిల్లా అసిఫాబాద్ మండలం కౌటగూడ గ్రామానికి చెందిన గెడం లక్ష్మణ్ ఇంట్లో అగ్నిప్రమాదం జరిగింది. స్థానికులు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం శ్రీ రామ నవమి సందర్భంగా ఇంట్లో పూజ చేసి దీపం వెలిగించి బయటికి వెళ్లగా ప్రమాదవశాత్తు ఇంట్లో ఒక్కసారి మంటలు చెలరేగి ఒక్క సారిగా గ్యాస్ సిలిండర్ పేలడంతో చుట్టుపక్కల వారు భయంతో పరుగులు తీశారు. మంటలు బయట వరకు వ్యాపించాయి. స్థానికులు గమనించి ఫైర్స్ సిబ్బందికి సమాచారం అందించగా ఫైర్ సిబ్బంది వచ్చి మంటలు ఆర్పేలోపే ఇంట్లో ఉన్న విలువైన సామాగ్రి అంతా పూర్తిగా కాలిపోయాయి. సుమారు రెండు లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు ఫైర్ సిబ్బంది తెలిపారు.

## మధుయాష్కి గౌడ్ కు పలువురి పరామర్శ




**ఎల్బీనగర్: ఏప్రిల్ 17,**
మాతృవియోగం పొందిన పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ ను పలువురు ప్రముఖులు పరామర్శించారు. మధుయాష్కి గౌడ్ మాతృమూర్తి అనసూయ చిత్రపటానికి నివాళు లర్పించిన నాయకులు.. మధుయాష్కి గౌడ్ కు, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో కేంద్ర మాజీ మంత్రి సర్వే సత్యనారాయణ, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి సురభి ద్వివేది, యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కిడి శివ చరణ్ రెడ్డి, జోగు రాములు తదితరులు ఉన్నారు.

# అత్యధిక మెజార్టీతో బలరాం నాయక్ ను గెలిపించాలి

## భారత రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ బాధ్యత – 19 న సీఎం సభకు మహబూబాబాద్ కు తరలిరండి



**వరంగల్: ఏప్రిల్ 17,**
నర్సంపేట నియోజకవర్గం మహబూబాద్ పార్లమెంటు సభ్యుడిగా బలరాం నాయకులు అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మండల డివిజన్ నాయకులకు దిశా నిర్దేశం చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.
నర్సంపేట నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ భారతదేశంలో మతతత్వ పార్టీల ఎన్డీఏ కూటమి భారత రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తూ రాజ్యాంగాన్ని మార్చి ప్రజల హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని భారత రాజ్యాంగ పరిరక్షణ కాంగ్రెస్ బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే దేశంలో, రాష్ట్రంలో ప్రజలు స్వేచ్ఛ వాయువును పీధిస్తారని అందుకోసం మహబూబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పోరిక బలరాం నాయక్ ను బరిలోకి దించిందని వారి గెలుపు కోసం నర్సంపేట నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీని అందించాలని కోరారు ఈనెల 19న బలరాం నాయక్ నామినేషన్ సందర్భంగా మహబూబాబాద్ లో ఏర్పాటు చేసే భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని ఆ సభకు అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయానికి సంకేతంగా సభను విజయవంతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో నర్సంపేట ప్రజా ప్రతినిధులు ,కౌన్సిలర్లు ,నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు, మహిళా నాయకులు ,అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## మెట్టుగుట్ట పై గల శ్రీ సీతారామచంద్ర స్వామీ ఆలయం లో

# అంగరంగ వైభవంగా శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు





**కాజీపేట : ఏప్రిల్ 17,**
దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన శ్రీ మెట్టుగుట్టపై గల శ్రీ సీతా రామచంద్ర స్వామి మరియు శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి దేవస్థానములలో శ్రీ రామనవమి కళ్యాణ బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం ఉదయం 10:30 ని.ల నుండి శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించబడినది. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వహణాధికారి కె శేషుభారతి, శివాలయం చైర్మెన్ పైడిపాల రఘుచందర్ ల ఆధ్వర్యంలో జరుగగా, వర్ధన్నపేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు శ్రీ సీతారామచంద్ర స్వామి వార్లని దర్శించి, కళ్యాణం తిలకించారు. అర్చకులు పరాశరం విష్ణువర్ధనాచార్యులు, రాగిచేడు అభిలాష్ శర్మ, పారుపల్లి సత్యనారాయణ శర్మ , ధర్మకర్తలు బైరి రాజు , వస్కుల ఉమ, దండిగం శ్రీనివాస్, రొడ్డ దయాకర్ , బోగి కేదారి, మాడిశెట్టి జ్ఞానేశ్వరి , 46 డివిజన్ కార్పొరేటర్ మునిగాల సరోజన, 64 డివిజన్ కార్పొరేటర్ ఆవాల రాధికా రెడ్డి, ఆలయ సిబ్బంది మరియు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.
గురువారం రోజున ఉదయం హోమం, బలిహరణ, వసంతోత్సవం నిర్వహించబడును. సాయంత్రం 06:00 గంలకి నిత్యాహోమం, బలిహారణ కార్యక్రమం నిర్వహించబడును. కావున ఈ కార్యక్రమాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరు.

# బాలికల కోలాట ఆటపాటలతో సీతారాముల కళ్యాణం





**చెన్నారావుపేట:ఏప్రిల్ 17,**
వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలంలోని కోనాపురం గ్రామంలో ఎంతో వైభవంగా సీతారాముల కళ్యాణం నిర్వహించారు. సీతారాముల వారి కళ్యాణం మహోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామంలో బిజెపి నాయకులు ఇంటింటికి శ్రీరాములవారి జెండా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీతారాముల కళ్యాణం కార్యక్రమంలో బాలికల కోలాట ఆటపాటలు ఆకర్షణీయంగా మారాయి. భక్తిశ్రద్ధలతో గ్రామంలోని ప్రజలందరూ వచ్చి సీతారాముల వారి కళ్యాణాన్ని వీక్షించారు. అనంతరం కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని మహానంది జాతీయ అవార్డు గ్రహీత, అర్చకులు కసివోజ్జల శివకృష్ణ చార్యులు మాట్లాడుతూ"వేదమంత్రాలతో సీతారాముల వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించామని. కోరిన కోరికలు తీరేలా హనుమాన్ భక్తులు మాలలు ధరించారని. గ్రామంలోని ప్రజల పాడిపంట, విద్యవైద్యం, సకల సంపదతో సురక్షితంగా ఉండాలని కోరారు."ఈ కార్యక్రమంలో అంబిరు రాజేశ్వరరావు, గడ్డం లింగమూర్తి, ఇందూరి కొమురయ్య, ఉప్పునూతల లింగమూర్తి చారి, ఆవుల రాములు, పురం శివకుమార్, కాసుల శ్రీను, కొడగాని రాజీరు, నందికొండ దేవేందర్, ఎడ్ల నారాయణరెడ్డి మంజుల, గుండాల మహేందర్, కళ్లేపు రవీందర్, బిజెపి నాయకులు ఎర్ర రాజు, నవీన్, అఖిల్, ప్రవీణ్,గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎస్ గా సెలెక్ట్ అయిన కిరణ్ ను అభినందించిన తహసీల్దార్ యం డి రియాజుద్దీన్



**వరంగల్: ఎప్రిల్ 17:**
ఇటీవల వెల్లడించిన యుపిఎస్ ఫైనల్ ఫలితాల్లో వరంగల్ జిల్లా గీసుకొండ మండలం అనంతరం గ్రామానికి చెందిన ఎస్ కిరణ్ ఐపీఎస్ గా సెలెక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా గీసుకొండ తహసిల్దార్ ఎం డి రియాజుద్దీన్ కిరణ్ అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. మరియు తహసిల్దార్ రియాజుద్దీన్ మాట్లాడుతూ కిరణ్ తండ్రి ప్రభాకర్ ఎంతో కష్టపడి తన కుమారుడిని ఐపీఎస్ చదివించగలిగారు, అదే విధంగా ఇతర తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను మంచి చదువులు చెప్పించి జ్ఞానాన్ని బోధించి దేశానికి ఉపయోగపడే విధంగా చదివించాలని, స్థానిక విద్యార్థులు కూడా కిరణ్ ను ఆదర్శంగా తీసుకొని ఐపీఎస్ గా, ఐఏఎస్ గా సెలెక్ట్ అయ్యి దేశ సేవ చేయడానికి ప్రయత్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు

## గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు - చిన్న బంజారా గ్రామస్తులు



**గార్ల: ఏప్రిల్ 17,** గార్ల మండల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ చిన్న బంజారా గ్రామపంచాయతీ పరిధిలోని తమ అభిమానులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు గ్రామస్తులు ప్రముఖులు అందరు కలిసి కేక్ కట్ చేశారు.
గార్ల మండల అభివృద్ధికి ప్రభుత్వానికి,ప్రజలకు మధ్యవారధిగా ఉంటూ గ్రామాలకు అభివృద్ధి బాట పట్టించిన దుర్గా సార్ కి సంపూర్ణాయురారోగ్యాలతోమరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలు అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న పెద్ద తేడా లేకుండా గ్రామస్తులు అందరూ పాల్గొనారు.

# జగన్ రెడ్డి కాదు..జలగరెడ్డి

## పిసిసి మీడియా కమిటీ చైర్మన్ తులసిరెడ్డి

**అమరావతి,ఏప్రిల్17:** ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిపై పీసీసీ మీడియా కమిటీ చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ... జగన్ రెడ్డి కాదు – జలగ రెడ్డి అంటూ వ్యాఖ్యలు చేశారు. జగన్ ది వాతల, మోతల, కూతల, కోతల ప్రభుత్వమంటూ మండిపడ్డారు. జగన్ పాలనలో కరెంటు బిల్లు ముట్టుకుంటేనే షాక్ తగులుతోందని.. ఎనిమిది సార్లు కరెంటు చార్జీలు పెంచిందన్నారు. ప్రజలకు మట్టి ముంత ఇచ్చి వారి నుంచి వెండి చెంబు దొంగలించినట్లుంది జగన్ పాలన అంటూ దుయ్యబట్టారు. జగన్ పాలనలో ఇల్లు పిచ్చుక గూళ్ళన్నారు. పులివెందుల పట్టణంలో మంజూరు చేసిన ఇళ్లు 7079 అని... పూర్తి అయినవి 310 కాగా.. చేరినవి మాత్రం సున్నా అని.. ఇదీ జగన్ అద్భుతమైన పాలన! అంటూ సెటైర్ విసిరారు. నమ్మించి మోసగించడం జగన్ నైజమన్నారు. ఏరుదాటినంత వరకు ఓడ మల్లన్న – దాటాక బోడి మల్లన్న అనడం జగన్‌కు పరిపాటన్నారు. మళ్ళీ మోసాగించాలని చూస్తున్నారని... మోసపోవద్దంటూ ప్రజలకు కాంగ్రెస్ నేత విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ రాజ్యం, రాజన్న రాజ్యం కాంగ్రెస్‌తోనే సాధ్యమని తులసిరెడ్డి స్పష్టం చేశారు.

# దుర్గాస్థలి రామాలయంలో ఘనంగా సీతారాముల కల్యాణం



**ఎల్బీనగర్: ఏప్రిల్ 17,**
శ్రీరామ నవమి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం శ్రీ దుర్గాస్థలి రామాలయంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నదానాన్ని ఏర్పాటు చేసినట్లు దేవాలయ చైర్మన్ ముద్దగౌని సతీష్ గౌడ్ తెలిపారు. తదనంతరం జరిగిన ఉత్సవ విగ్రహ ఊరేగింపుకు బీ.ఎన్.రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా దేవాలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించామని వివరించారు. శ్రీ సీతారాముల కల్యాణాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్నీ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ధర్మకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మహాలింగేశ్వర స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం





**పెద్దపల్లి, ఓదెల :ఏప్రిల్ 17, :** పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని రాజ వేణుగోపాలస్వామి మరియు భవాని సమేత మహాలిం గేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ అధ్వర్యంలో సీతారాముల కల్యాణం మహోత్సవం భక్తులతో కళ్యాణమండపం నిండుగా జన సందోహంతో గ్రామ ప్రజలందరూ కలిసి శ్రీ సీతారాముల వారి కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగ అత్యంత వైభోగపేతంగా శ్రీనివాస చార్యులు మరియు మల్లోజుల శ్రీనివాస శర్మ, స్వేతన్ శర్మ పండితుల వేదమంత్రాల తో సీతారాముల వారి కల్యాణాన్ని జరిపించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రజలు భక్తులు పాల్గొని ఎంతో ఆనందోత్సవాల నడుమ కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు అనంతరం మోర్తల సుబ్బారెడ్డి,మల్లికాంబ కుటుంబ సభ్యులు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

# పటోళ్ల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

**నారాయణఖేడ్ : ఏప్రిల్ 17,**
నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి నాయకులు భారీ చేరికలు. పెద్ద శంకరంపేట్ పుత్తూరు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ వీర గౌడ్ తో పాటు బి ఆర్ఎస్ పార్టీ 30 నుండి కుటుంబాలు. శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవరెడ్డి సమీక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పుత్తూరు గ్రామం టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి నోచుకోలేకపోయింది. 9 ఏండ్లు చూసిన గ్రామ ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ చేపట్టిన 6



గ్యారెంటీలకు మరియు అభివృద్ధి కార్యక్రమాలకు అకర్షితులైన పార్టీ లో చేరినందుకు సంతోషంగా ఉంది అన్నారు. మరిన్ని అభివృద్ధి పథకాలకు గ్రామస్తులకు అందేలా చూస్తా అన్నారు. కార్యక్రమంలో శాసనసభ్యులతో పాటు మండల అధ్యక్షుడు మధుసూదన్,నారాయణ గౌడ్ . పెరుమల్ల నారాయణ గౌడ్ . మంద మల్లేశం ప్రతాప్ గౌడ్,అశోక్,గంగిరెడ్డి, రాజేందర్ గౌడ్, మాజీ సర్పంచ్ రవీందర్, విట్టల్, రాములు,అమృత రావు,శంకరయ్య,అంజి రెడ్డి, ఎంపీటీసీలు రాజు, ఎన్ ఎస్ ఐ యు మండల అధ్యక్షుడు వెంకటేశ్వర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 13 ఫోర్లు, 6 సిక్సర్లతో ఊహకందని ఊచకోత



జోస్ ది బాస్.. ఓటమి అంచుల్లోకి వెళ్లిన టీంను.. తన సూపర్బ్ సెంచరీతో జట్టుకు విజయాన్ని అందించాడు. మంగళవారం కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది రాజస్తాన్ రాయల్స్. జోస్ బట్లర్ తన అసమానమైన బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించాడు. 224 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో.. ఒకవైపు వికెట్లు పడుతున్నా.. మరోవైపు బట్లర్ ఒక్కడే చివరి వరకు మ్యాచ్‌ను చేజారకుండా చూసుకున్నాడు. దీంతో విరాట్ కోహ్లీ రికార్డును బద్దలుకొట్టడమే కాదు.. ఐపీఎల్ చరిత్రలోనే రెండోసారి రాజస్థాన్ జట్టుకు పెద్ద లక్ష్యాన్ని చేధించడంలో కీలక పాత్ర పోషించాడు జోస్ బట్లర్. జోస్ బట్లర్ కేకేఆర్‌తో జరిగిన ఇన్నింగ్స్‌లో 60 బంతుల్లో 9 ఫోర్లు, 6 సిక్సర్లతో అజేయంగా 107 పరుగులు చేశాడు. అతడి స్ట్రైక్ రేట్ 178.33. ఐపీఎల్ కెరీర్‌లో బట్లర్‌కి ఇది 7వ సెంచరీ కాగా, టీ20 కెరీర్‌లో 8వ సెంచరీ. ఇక లక్ష్యచేధనలో బట్లర్‌కి ఇది మూడో సెంచరీ. ఈ సెంచరీతో జోస్ బట్లర్.. కోహ్లీ రికార్డును బద్దలు కొట్టాడు. ఇప్పటిదాకా రన్ చేజింగ్‌లో విరాట్ కోహ్లీ(2), బెన్ స్టోక్స్(2) రెండేసి సెంచరీలు బాదేశారు. కానీ ఇప్పుడు జోస్ బట్లర్ మూడో సెంచరీ కొట్టి.. ఈ రికార్డు బద్దలు కొట్టాడు. జోస్ బట్లర్ పేలుడు ఇన్నింగ్స్‌తో రాజస్థాన్ జట్టు కేకేఆర్‌పై 224 పరుగుల లక్ష్యాన్ని చివరి బంతికి చేజ్ చేసింది. దీంతో రాజస్తాన్ రాయల్స్.. ఐపీఎల్‌లో రెండో భారీ స్కోరును చేజ్ చేయడం జరిగింది. ఆర్ఆర్ జట్టు తొలిసారిగా 2020లో పంజాబ్ కింగ్స్‌పై 224 పరుగుల లక్ష్యాన్ని చేధించిన విషయం తెలిసిందే.

# సిరాజ్ ప్లేస్ డౌటే..?

టీమిండియా ప్రధాన బౌలరైన మహ్మద్ సిరాజ్.. ఐపీఎల్‌లో పేలవ ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఐపీఎల్ 2024లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తోన్న సిరాజ్.. ఇప్పుడు ఆ టీంకు పెద్ద భారంగా మారాడు. అతడి పేలవ ఫామ్‌కు గత




మ్యాచ్ బెంచ్‌కే పరిమితమయ్యాడు. టీ20 ప్రపంచకప్ దగ్గర పడుతున్న సమయంలో.. ప్రస్తుతం అతడు కనబరుస్తోన్న ఆటతీరు.. టీమిండియాలో చోటుకే ఎసరు తీసుకొచ్చింది. ఐపీఎల్ 2024లో ఇప్పటిదాకా 6 మ్యాచ్‌లాడిన సిరాజ్.. 57 సగటుతో 4 వికెట్లు మాత్రమే తీయగలిగాడు. ఇలాంటి సమయంలో సిరాజ్ స్థానంలో టీ20 వరల్డ్‌కప్ జట్టులో మరో బౌలర్‌కు ఛాన్స్ ఇవ్వాలని బీసీసీఐ భావిస్తోంది. మయాంక్ యాదవ్, అర్షదీప్ సింగ్‌లతో పాటు మరికొంతమంది యువ బౌలర్లు కూడా అద్భుత ప్రదర్శన కనబరుస్తుండటంతో సిరాజ్ ప్లేస్ డౌట్‌లానే ఉంది.ప్రస్తుతం మహ్మద్ సిరాజ్ తన ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. ప్రపంచకప్ రేసులో ఉన్న ఇతర బౌలర్లతో పోలిస్తే.. సిరాజ్‌కు కష్టమే. టీ20 ప్రపంచకప్ వెస్టిండీస్, అమెరికాలో జరగాల్సి ఉంది, ఆ పిచ్‌లు స్పిన్నర్లకు సాయం అందిస్తాయి. దీన్ని బట్టి చూస్తే భారత జట్టు 3 కంటే ఎక్కువ పేసర్లతో బరిలోకి దిగదు. ఇక నాలుగో ఎంపికగా హార్దిక్ పాండ్యా అందుబాటులో ఉండటంతో.. సిరాజ్ ప్లేస్ డౌటే.!

# ధోనీ నెక్ట్స్ సీజన్ ఆడటంపై మాజీ క్రికెటర్ ఆసక్తికర వ్యాఖ్యలు

చెన్నై సూపర్ కింగ్స్ మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ.. 2024 ఐపీఎల్ లో తన బ్యాటింగ్‌తో అభిమానులను ఆకట్టుకుంటున్నాడు. అయితే.. ఈ సీజన్ తనకు చివరిదని, తర్వాత సీజన్లు ఆడడంటూ ప్రచారం కొనసాగుతుంది. అందుకోసమే గ్రౌండ్ లో ఫ్యాన్స్ ను ఉత్సహపరిచేందుకే విధ్వంసకర బ్యాటింగ్ చేస్తున్నాడని కొందరు క్రికెట్ ఎక్స్‌పర్ట్స్ అంటున్నారు. అయితే.. ఇద్దరు టీమిండియా మాజీ క్రికెటర్స్ ధోనీ, తర్వాత సీజన్లు ఆడుతాడని జోస్యం చెప్పారు. టీమిండియా మాజీ ఆటగాళ్లు సురేష్ రైనా, ఆర్పీ సింగ్ జియో సినిమా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. యాంకర్ వారిని ధోనికి చివరి ఐపీఎల్ సీజన్ అవుతుందా అని అడిగాడు. దానికి వారు మాట్లాడుతూ.. ధోనికి ఇదే లాస్ట్ సీజన్ కాదు.. ఒకటి లేదా రెండు సీజన్లు ఆడతాడని చెప్పారు. ధోని ఐపీఎల్ భవిష్యత్తు గురించి జియో సినిమాలో చర్చ సందర్భంగా.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై ఆర్పీ సింగ్ మాట్లాడుతూ.. 'ఇది తన చివరి సీజన్ అని అనిపించడం లేదని చెప్పారు. రైనా ఏది ఆడుతాడంటే ఆడుతాడు అని ఆర్పీ సింగ్ మాట్లాడగా%ఔ% సురేష్ రైనా మాట్లాడుతూ, ఆడతాడని అన్నారు. దీనిపై ఆర్పీ సింగ్ మళ్లీ బదులిస్తూ.. ఒక సీజన్ గురించి మాట్లాడితే రెండు సీజన్లు పాడైపోతాయని చెప్పారు.



# కేకేఆర్ మ్యాచ్‌లో చాహల్ చెత్త రికార్డు..!

ఐపీఎల్ 2024లో భాగంగా.. మంగళవారం కోల్‌కతా నైట్ రైడర్స్-రాజస్థాన్ రాయల్స్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో రాజస్థాన్.. 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అయితే.. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ లెగ్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ ఐపీఎల్ చరిత్రలో ఓ చెత్త రికార్డును నమోదు చేశాడు. ఐపీఎల్‌లో అత్యధిక పరుగులు ఇచ్చిన స్పిన్ బౌలర్‌గా చాహల్ నిలిచాడు. 2015లో ఆర్సీబీ తరుపున ఆడుతున్నప్పుడు ఎక్కువ పరుగులు ఇచ్చాడు. తాజాగా.. తన పాత రికార్డును తానే బద్దలుకొట్టుకున్నాడు. కేకేఆర్ తో మ్యాచ్ లో రాజస్థాన్ బౌలర్లలో చాహల్ అత్యధిక పరుగులు ఇచ్చాడు. చాహల్ తన నాలుగు ఓవర్లలో 54 పరుగులిచ్చి 1 వికెట్ తీశాడు. కాగా.. ఐపీఎల్ చరిత్రలో రాజస్థాన్ రాయల్స్ తరఫున అత్యధిక పరుగులు అందించిన స్పిన్ బౌలర్‌గా యుజ్వేంద్ర చాహల్ తన పేరును నమోదు చేసుకున్నాడు. చాహల్ ఐపీఎల్ లో అద్భుత స్పెల్ బౌలింగ్ చేయగల సత్త ఉంది. కానీ.. నిన్నటి మ్యాచ్ లో పరుగులు సమర్పించుకున్నాడు. అంతకుముందు 2011లో మొహాలీలో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో దివంగత క్రికెటర్ షేన్ వార్న్.. 50 పరుగులిచ్చి ఒక వికెట్ తీశాడు. ఇప్పుడు అతడిని చాహల్ అధిగమించాడు. ఇదిలా ఉంటే.. రాజస్థాన్ బౌలర్లల్లో అశ్విన్ తర్వాతి స్థానంలో ఉన్నాడు. నాలుగు ఓవర్ల స్పెల్‌లో వికెట్ పడకుండా 49 పరుగులు ఇచ్చాడు. మరోవైపు.. ఐపీఎల్‌లో 200 వికెట్లు తీయడానికి యుజ్వేంద్ర చాహల్ ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు.




ఐపీఎల్‌లో ఇప్పటివరకు చాహల్ 152 మ్యాచ్‌ల్లో 199 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్‌లో చరిత్ర సృష్టించడం కోసం కేవలం ఒక్క వికెట్ మాత్రమే కావాలి. ఐపీఎల్‌లో 200 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా చాహల్ నిలుస్తాడు. ప్రస్తుతం పర్పుల్ క్యాప్ రేసులో ముందంజలో ఉన్నాడు. ప్రస్తుత సీజన్‌లో 7 మ్యాచ్‌లు ఆడిన చాహల్.. 12 వికెట్లు తీశాడు.

# శ్రేయాస్ అయ్యర్‌కు రూ.12 లక్షల జరిమానా



రాజస్తాన్ రాయల్స్‌పై ఓడి బాధలో ఉన్న కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)కు షాక్ తగిలింది. రాయల్స్‌పై స్లో ఓవర్ రేట్ నమోదు చేసినందుకు కేకేఆర్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌కు రూ.12 లక్షల జరిమానా పడింది. ఈ మేరకు ఐపీఎల్ ఒక ప్రకటన విడుదల చేసింది. ఐపీఎల్ 2024లో కేకేఆర్ స్లో ఓవర్ రేట్ నమోదు చేయడం ఇదే మొదటిసారి కాబట్టి అయ్యర్‌కు ఐపీఎల్ నిర్వాహకులు జరిమానాతో సరిపెట్టారు. ఐపీఎల్ 2024లో ఇప్పటికే ఢిల్లీ కెప్టెన్ రిషబ్ పంత్, గుజరాత్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్, రాజస్థాన్ సారథి సంజు శాంసన్‌కు జరిమానా పడింది.'రాజస్థాన్ రాయల్స్‌పై కోల్‌కతా నైట్ రైడర్స్ స్లో ఓవర్ రేట్ నమోదు చేసింది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం ఈ సీజన్‌లో చేసిన కేకేఆర్ మొదటి నేరం ఇదే. కాబట్టి కేకేఆర్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌కు రూ. 12 లక్షల జరిమానా విధించబడింది' అని ఐపీఎల్ ఓ ప్రకటనలో పేర్కొంది. మ్యాచ్‌లు సజావుగా జరిగేలా మరియు షెడ్యూల్ చేసిన సమయంలో మ్యాచ్ పూర్తి కావడానికి ఐపీఎల్ నిబంధనలను అమలు చేస్తున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ 2024లో కేకేఆర్ ఇప్పటివరకు ఆడిన ఆరు గేమ్‌లలో 4 విజయాలు సాధించి.. 8 పాయింట్లతో పట్టికలో రెండో స్థానంలో ఉంది. మిగిలిన 8 గేమ్‌లలో మరో నాలుగు గెలిస్తే ప్లే ఆఫ్స్ ఖాయం. కేకేఆర్ జోరు చూస్తే.. ప్లే ఆఫ్స్ చేరడం ఖాయంగా కనిపిస్తోంది. ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ప్రకారం.. ఓ సీజన్‌లో మొదటిసారి స్లో ఓవర్ రేటు నమోదు చేస్తే టీమ్ కెప్టెన్‌కు రూ.12 లక్షల జరిమానా పడుతుంది. రెండోసారి రిపీట్ అయితే కెప్టెన్‌కు రూ.24 లక్షలు ఫైన్, జట్టులోని ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో ఆరు లక్షలు లేదా మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధిస్తారు. ఇక మూడోసారి ఇదే పునరావృతమైతే కెప్టెన్‌కు రూ.30 లక్షల జరిమానా, ఒక మ్యాచ్ నిషేధం విధించబడుతుంది. అంతేకాకుండా ఆటగాళ్లకు రూ.12 లక్షలు లేదా వారి మ్యాచ్ ఫీజులో 50 శాతం (ఏది తక్కువైతే అది) జరిమానా విధించబడుతుంది.

# ఒక్క సెంచరీ.. ఎన్ని రికార్డులు

ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా మంగళవారం నాడు జరిగిన మ్యాచ్ లో కలకత్తా నైట్ రైడర్స్, రాజస్థాన్ రాయల్స్ మధ్య రాజస్థాన్ రాయల్స్ చివరి వరకు పోరాడి విజయం సాధించింది. ఇకపోతే ఈ మ్యాచ్ లో కోల్కతా నైట్ రైడర్స్ తరఫున సునీల్ నరైన్ సెంచరీ చేయగా.. రాజస్థాన్ రాయల్స్ తరఫున బట్లర్ సెంచరీ సాధించాడు. ఇకపోతే కలకత్తా నైట్ రైడర్స్ కి మొదటి బ్యాటింగ్ చేయగా ఓపెనర్ గా వచ్చిన సునీల్ నరైన్ తన ఐపిఎల్ కెరీర్ లో మొదటి సెంచరీని సాధించాడు. ఈ ఒక్క సెంచరీతో సునీల్ నరైన్ అనేక రికార్డులను తన పేరిట నమోదు చేసుకున్నాడు. 17 ఏళ్ల ఐపీఎల్ హిస్టరీలో సరికొత్త రికార్డును కూడా క్రియేట్ చేశాడు ఈ వెస్టిండీస్ మాజీ ఆటగాడు. రాజస్థాన్ రాయల్స్ జరిగిన మ్యాచ్ లో ఓపెనర్ గా వచ్చి కేవలం 49 బంతుల్లో సెంచరీ సాధించాడు. మొత్తంగా చూస్తే 56 బంతుల్లో 109పరుగులు చేసి వెనుతిరిగాడు.

అంతేకాదు ఈ మ్యాచ్ లో ఒక వికెట్ తీసుకోవడం, అలాగే ఒక క్యాచ్ కూడా పట్టుకున్నాడు. ఇలా ఇప్పటివరకు ఐపిఎల్ చరిత్రలో ఒక్క మ్యాచ్ లో అన్ని ఫీట్స్ ను సాధించిన మొదటి ఆటగాడుగా రికార్డు సృష్టించాడు ఇక అలాగే ఐదు వికెట్ల హాల్ తో పాటు సెంచరీ చేసిన మొదటి ఆడవాడిగా నిలిచాడు. 2013 ఐపీఎల్ సీజన్ లో పంజాబ్ కింగ్స్ పై హ్యాట్రిక్ వికెట్లు తీశాడు. అలాగే 2012 సీజన్లో అదే జట్టుపై ఐదు వికెట్లు తీసిన ఆటగాడిగా నిలిచాడు. ఇలా ఐపీఎల్ లో 100 వికెట్లతో పాటు





సెంచరీ, 5 వికెట్ల హాల్ ఉండడంతో సరికొత్త రికార్డును సృష్టించాడు సునీల్ నరైన్. ఈయన ఐపిఎల్ లో ఇప్పటివరకు 170 వికెట్స్ పడగొట్టాడు. తాజాగా సెంచరీ చేయడంతో సునీల్ నరైన్ ఇన్ని రికార్డ్స్ ను సొంతం చేసుకున్నాడు. కాకపోతే ఈ మ్యాచ్ కలకత్తా ఓడిపోవడమే అతనికి బాధగా అనిపించింది. మ్యాచ్ ముగిసిన తర్వాత.. సునీల్ కు ఇవేమి ఆనందం ఇవ్వలేదని దానికి కారణం మ్యాచ్ గెలిచి ఉంటే అప్పుడు అవన్నీ బోనస్ గా ఉండేవని ఆయన తెలిపాడు. దీంతో నెటిజెన్స్ సునీల్ పై నువ్వు ఒక స్ఫూర్తిదాయక క్రీడాకారుడివి అంటూ ప్రశంసలు గుప్పిస్తున్నారు.

# ఐపీఎల్‌లో డ్యూక్ బాల్‌ను ఉపయోగించాలి


ఐపీఎల్ 2024లో బ్యాటర్లు చెలరేగి ఆడుతున్నారు. బౌలర్ల కంటే బ్యాటర్ల డామినేషన్ ఎక్కువైంది. ఈ సీజన్ లో పలు జట్లు భారీ స్కోరులు నమోదు చేసిన సంగతి తెలిసిందే.. నిన్న కేకేఆర్-రాజస్థాన్ మధ్య కూడా భారీ స్కోరు నమోదైంది. ఇరు జట్లు 200కు పైగా పరుగులు చేశాయి. ఈ సీజన్ లో మొదటగా సన్‌రైజర్స్ హైదరాబాద్, ముంబై ఇండియన్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో 549 పరుగులు నమోదయ్యాయి. అందులో 38 సిక్సర్లతో సహా 81 బౌండరీలు బాదారు. ఈ క్రమంలో.. కేకేఆర్ మెంటార్ గౌతమ్ గంభీర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐపీఎల్‌లో డ్యూక్ బాల్‌ను ఉపయోగించాలని గౌతమ్ గంభీర్ తెలిపారు. ఈ సీజన్ లో బౌలర్లకు పిచ్ సహకరించడం లేదని.. ఫ్లాట్ పిచ్, బంతిలో స్వింగ్ లేకపోవడంతో ఈ సీజన్‌లో బౌలర్లు దారుణంగా విఫలమవుతున్నారన్నారు. ఈ క్రమంలో.. క్రికెట్ బంతుల తయారీ కంపెనీని మార్చాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రస్తుతం ఐపీఎల్ మ్యాచ్‌లు కూకబుర్రా కంపెనీ తయారు చేసిన బంతులతో ఆడుతున్నారు. ఐపీఎల్‌లో కూకబుర్రకు బదులుగా డ్యూక్ కంపెనీ బాల్‌ను ఉపయోగించాలని గౌతం గంభీర్ పేర్కొన్నారు.పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న గౌతమ్ గంభీర్ మాట్లాడుతూ.. ఒక కంపెనీ 50 ఓవర్ల పాటు ఆడే బంతిని తయారు చేయలేకపోతే, ఆ కంపెనీకి బదులుగా వేరే కంపెనీ బంతితో ఆడవలసి ఉంటుంది. ఐపీఎల్ మ్యాచ్‌ల్లో కూకబుర్రా బంతులను మాత్రమే ఉపయోగించాల్సిన అవసరమేంటని ప్రశ్నించారు.



# నితిన్ రాబిన్‌హుడ్ గ్లింప్స్




భీష్మ తర్వాత టాలీవుడ్ టాలెంటెడ్ డైరెక్టర్ వెంకీ కుడుముల, నితిన్ కాంబినేషన్‌లో మరో సినిమా వస్తుందని తెలిసిందే. ఈ మూవీ టైటిల్‌ను ప్రకటిస్తూ రాబిన్‌హుడ్ గ్లింప్స్ వీడియోను కూడా షేర్ చేయగా.. నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఈ చిత్రంలో ఫీ మేల్ లీడ్ రోల్ కోసం మొదట రష్మిక మందన్నా పేరు తెరపైకి రాగా.. ఆ తర్వాత శ్రీలీల పేరు బయటకు వచ్చింది. తాజాగా మరో భామ పేరు నెట్టింట చక్కర్లు కొడుతోంది. రాబిన్‌హుడ్‌లో రాశీఖన్నాను కీ రోల్ కోసం తీసుకున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ టాక్. ఇదే నిజమైతే శ్రీనివాస కల్యాణం తర్వాత నితిన్, రాశీఖన్నా కాంబోలో వస్తున్న రెండో సినిమా కానుంది. మరి శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో కనిపించనుందా..? లేదంటే రాశీఖన్నానే హీరోయిన్‌గా కొనసాగుతుందా.. అనేది తెలియాలి. డబ్బు చాలా చెడ్డది.. రూపాయి రూపాయి నువ్వేం చేస్తావే అంటే అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల మధ్య చిచ్చు పెడతానంటది. అన్నట్టే చేసింది.. దేశమంత కుటుంబం నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ముళ్లు. ఆభరణాలు వేసుకున్నోళ్లంతా నా అక్కాచె÷-లలెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు.. అంటూ సాగుతున్న గ్లింప్స్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తోంది.




# ఎన్నికల తరవాత అఖండ-2

## దర్శకుడు బోయపాటి వెల్లడి

బాలకృష్ణ బోయపాటి శ్రీనుకాంబినేషన్ కు ఉన్న క్రేజ్ వేరు. వీరిద్దరి కలయికలో వచ్చిన మాస్ మసాలా కంటెంట్ 'సింహ', 'లెజెండ్', 'అఖండ'.. మూడు చిత్రాలు బాక్సాఫీస్‌ను షేక్ చేశాయి. ఆ కాంబోలో సినిమా అంటే బాలయ్య అభిమానులకు పెద్ద పండగే! 'అఖండ' బాలయ్య కెరీర్‌లోనే బి÷-గగెస్ట్ హిట్ జాబితాలో చేరింది. ఇప్పుడు వీరిద్దరి నెక్స్ట్ ప్రాజెక్ట్ మీద ఆసక్తి నెలకొంది. ఇప్పటికే 'అఖండ-2' కూడా ఉంటుందని బోయపాటి చెప్పారు. తాజాగా ఈ చిత్రంపై ఆయన మాట్లాడారు. 'ప్రస్తుతం ఎన్నికల హడావిడి నడుస్తోంది. ఇవి పూర్తయ్యాక 'అఖండ2' పై అధికారిక ప్రకటన ఉంటుంది. 'అఖండ'లో పసిబిడ్డ.. ప్రకృతి.. పరమాత్మ.. కాన్సెప్ట్‌లనే చూపించాం. దీని సీక్వెల్‌లోనూ సమాజానికి కావాల్సిన ఓ మంచి విషయం ఉంటుంది. దైవత్వం మనందరిలో ఒక భాగం. దాన్ని తెరపై చూపిస్తే ప్రేక్షకులు ఆదరిస్తారు' అని అన్నారు. ఈ చిత్రం స్క్రిప్ట్ వర్క్ మొదలైనట్లు బోయపాటి సన్నిహితుల ద్వారా సమాచారం. ప్రస్తుతం బాలకృష్ణ బాబీ దర్శకత్వంలో ఓ సినిమా చూస్తున్నారు. శరవేగంగా దీని షూటింగ్ జరుగుతోంది. ఇటీవల ఫస్ట్ లుక్ గ్లింప్స్.ను విడుదల చేయగా సూపర్ టాక్ వచ్చింది. బాలీవుడ్ నటుడు బాబీ దేవోల్ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. మాస్ యాక్షన్ కథాంశంతో రూపొందుతున్న ఈ సినిమాలో బాలయ్య రెండు కోణాలున్న పాత్రలో కనిపించనున్నారు.




# వరుస సినిమాలతో విక్రమ్ బిజీ

ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ యాక్టర్ల జాబితాలో టాప్‌లో ఉంటాడు విక్రమ్ . ఈ విలక్షణ నటుడు ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇప్పటికే తంగలాన్ ధ్రువ నక్షత్రం సినిమాల్లో నటిస్తున్న విక్రమ్.. ఈ రెండు సినిమాలు సెట్స్‌పై ఉండగానే మరో సినిమాకు కూడా పచ్చజెండా ఊపేశాడని తెలిసిందే. ఈ చిత్రానికి చిన్నా ఫేం ఎస్‌యూ అరుణ్‌కుమార్ అతతాజీజీని 62 దర్శకత్వం వహిస్తున్నాడు. కాగా ఏప్రిల్ 17న విక్రమ్ పుట్టినరోజు సందర్భంగా వరుస అప్‌డేట్స్ రెడీ అవుతున్నాయి. తాజా టాక్ ప్రకారం చియాన్ 62కు సంబంధించి ఓ మాస్ ప్రోమో వీడియోను ఇటీవలే షూట్ చేశారట.

రేపు ప్రోమో వీడియో/టైటిల్ ప్రకటన ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు తంగలాన్ పోస్టర్‌తోపాటు రిలీజ్ అనౌన్స్‌మెంట్ ఉండబోతుందని తెలుస్తోంది. మరి ఈ క్రేజీ అప్‌డేట్స్ పై క్లారిటీ రావాలంటే మరికొన్ని గంటలు ఆగాల్సిందే.



# దూసుకుపోతున్న సంయుక్త మీనన్

తెలుగులో వరసగా విజయాలు ఈమధ్యకాలంలో సాధించిన నటి ఎవరైనా వున్నారు అంటే ఆమె ఒక్క సంయుక్త మీనన్. అని చెప్పొచ్చు. మలయాళ భామ అయిన ఈమె తెలుగులో 'భీమ్లా నాయక్' తో ఆరంగేట్రం చేసిన దగ్గర నుండి వరసగా విజయాలు సాధించింది సంయుక్త. తరువాత 'బింబిసార' ఇంకో పెద్ద విజయం, ఆ తరువాత ఏకంగా తమిళ స్టార్ ధనుష్ పక్కన 'సర్' సినిమాలో చేసింది. ఇది తెలుగు, తమిళంలో విజయం సాధించింది. దీని తరువాత 'విరూపాక్ష' సినిమాలో చేసి ఆ సినిమాతో ఇంకో పెద్ద విజయం నమోదు చేసుకుంది సంయుక్త. ఇప్పుడు ఇంకో పెద్ద తెలుగు ప్రాజెక్ట్ 'స్వయంభు' చేస్తోంది, ఇందులో నిఖిల్ సిద్దార్థ కథానాయకుడు. ఈ సినిమా కోసమని సంయుక్త గుర్రం స్వారీ కూడా నేర్చుకుంది. 'స్వయంభు' అన్ని భాషల్లో విడుదల చెయ్యడానికి ప్రయత్నం చేస్తున్నారు, ఇదిలా ఉంటే ఇంకో తెలుగు సినిమా శర్వానంద్ పక్కన కూడా ఇంకో ప్రాజెక్ట్ చేస్తోంది.



# కన్నప్పలో హిందీ స్టార్ అక్షయ్ ఎంట్రీ

కథానాయకుడు మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్‌గా రానున్న చిత్రం 'కన్నప్ప'.. స్టార్ ప్లస్‌లో 'మహాభారత' సిరీస్‌ని తెరకెక్కించిన ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో ఇది రానుంది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్‌లో వివిధ భాషలకి చెందిన పలువురు అగ్ర నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాజాగా మరో స్టార్ హీరోను చిత్రబృందం రంగంలోకి దింపింది. అక్షయ్ కుమార్ దీనిలో భాగం కానున్నారని తెలుపుతూ ఓ వీడియో విడుదల చేసింది. సూపర్ స్టార్ అక్షయ్ కుమార్‌ను తెలుగు చిత్ర పరిశ్రమలోకి స్వాగతం పలుకుతున్నందుకు ఆనందంగా ఉంది. ఆయన భాగం కావడంతో కన్నప్ప మరింత ఉత్కంఠభరితంగా మారింది. మాకు థ్రిల్‌గా ఉంది. మర్చిపోలేని సాహసానికి సిద్ధంగా ఉండండి అని పేర్కొంది. గతంలో 1993లో ఓ కన్నడ సినిమాలో అక్షయ్ కనిపించారు.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com